జనం రిపోర్టర్
జన శ్రేయస్సే మా ధ్యేయం
# జనం రిపోర్టర్
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేయుటకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948

సంపుటి : 01 సంచిక : 127 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 8, వెల రూ. 5, సోమవారం - 19 - ఆగస్టు - 2024
Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad

## కొనసాగుతున్న ఆవర్తనం, ద్రోణి...
## హైదరాబాద్ ను ముంచెత్తిన భారీ వర్షం




హైదరాబాదులోని పలు ప్రాంతాల్లో వర్షం

రోడ్లు జలమయం

పలుచోట్ల ట్రాఫిక్ కు అంతరాయం

హైదరాబాద్ : ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో గత కొన్నిరోజులుగా

## సరిహద్దుల్లో శత్రువుల
## భరతం పట్టే ఏఐ రోబో రెడీ



ఢిల్లీ : యుద్ధభూమిలో శత్రువులను చూసిన వెంటనే మట్టుబెట్టే ఏఐ రోబో రెడీ అయింది. దీన్ని ఉత్తర?ప్రదేశ్?లోని గోరఖ్?పుర్ ఇన్?స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్?మెంట్?(గిడా) ఇంజినీరింగ్ విద్యార్థులు తయారు చేశారు. బీసీఏ, బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న 8 మంది విద్యార్థులు ఎంతో రీసెర్చ్ చేసి ఈ రోబోను రూపొందించారు. దేశ సైనికుల భద్రత కోసం దీన్ని తయారు మిగతా..2లో

## ఏపీకి 'గ్రీన్ ఎనర్జీ చాంపియన్' అవార్డు

2023-24 సంవత్సరానికి గ్రీన్ ఎనర్జీ చాంపియన్ గా ఏపీని ప్రకటించింది

తమిళనాడులోని కోయంబత్తూరులో నిర్వహించిన సమావేశంలో ఈ అవార్డును ప్రదానం



## రాహుల్, ఖర్గేకు కేటీఆర్ లేఖ - బిగ్ టర్న్..!!

రాష్ట్రంలో రుణమాఫీ అందని లక్షలాది మంది రైతుల తరఫున ఈ లేఖ రాస్తున్నాను

తెలంగాణ వ్యాప్తంగా రోడ్లపై ఆందోళనలు చేస్తున్నారు

వేల కోట్ల రుణమాఫీతో రైతులను నట్టేట ముంచింది



వివరాలు 2లో..


హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాహుల్, ఖర్గేకు లేఖ రాసారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ గుర్తు చేస్తూ.. మిగతా..2లో

# అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్ల రుణం



అమరావతి: ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానంగా రెండు లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించిన సంగతి తెలిసిందే! ఇందులో భాగంగా ఏపీలో 'ఏ' అంటే అమరావతి, 'పీ' అంటే పోలవరం అని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్ల రుణం ఇప్పించేందుకు సహకరిస్తామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో గుడ్ న్యూస్ వచ్చేసింది! అవును... ఇటీవల బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం ప్రతి పాదించిన మేరకు అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్ల రుణం

- అమరావతి నిర్మాణానికి డబ్ల్యూబీ, ఏడీబీ నుంచి గుడ్ న్యూస్!
- రెండు లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి
- ఏపీలో 'ఏ' అంటే అమరావతి, 'పీ' అంటే పోలవరం అని ఆయన స్పష్టం
- కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్ల రుణం
- భవిష్యత్తులో మరింత ఆర్థికసాయం అందించే దిశగానూ చర్చలు జరుగుతున్నాయి



ఇదే సమయంలో సీఎం చంద్రబాబుతోనూ సమావేశమైంది. కేంద్రం సూచన మేరకే ఏడీబీతో కలిసి ప్రపంచబ్యాంకు ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి రుణం ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని అంటున్నారు. వాస్తవానికి 2019కి ముందే రుణం మంజూరుకు అవసరమైన కసరత్తులు చాలా వరకూ పూర్తైన పరిస్థితి.

## సీఎం చంద్రబాబు గారూ... గ్రూప్-1 ప్రిలిమ్స్
## అభ్యర్థుల తరపున మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాం



వివరాలు 2లో..

- గ్రూప్-2, డిప్యూటీ డీఈవో పోస్టులకు 1:100 నిష్పత్తిలో అభ్యర్థుల ఎంపిక
- గ్రూప్-1 అభ్యర్థులను కూడా ఇదే నిష్పత్తిలో ఎంపిక చేయాలన్న షర్మిల
- అభ్యర్థులకు న్యాయం చేయాలంటూ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి

అమరావతి : డిప్యూటీ డీఈవో, గ్రూప్-2 పోస్టుల ఎంపికలో అనుసరించిన 1:100 నిష్పత్తి విధానాన్నే గ్రూప్-1 మెయిన్స్ కు సైతం పరిగణనలోకి తీసుకోవాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి మిగతా..2లో

## గత ఆరు నెలల్లో రూ 100 కోట్లు మింగేశారు, కేంద్ర మాజీ మంత్రి చింతా



టీటీడీ సత్రాలు నిర్మించడానికి రూ. 1200 కోట్లు కాంట్రాక్టు ప్రైవేట్ సంస్థకు అప్పగించింది

అందులో రూ. 100 కోట్లకు పైగా చేతులు మారాయని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్

అమరావతి : టీటీడీలో గత పాలకమండలి అధికారంలో ఉన్న సమయంలో అనేక అక్రమాలు జరిగాయని, ఆ అక్రమాలపై మిగతా..2లో

# ఒక వైపు కాంగ్రెస్ మరో వైపు బీజేపీ బీఆర్ఎస్ తో చెలగాటం

- బీఆర్ఎస్ రాజకీయ ప్రస్థానంలో చూస్తే ఇవి చాలా చేదు రోజులుగానే చెప్పాలి
- బొత్తిగా పట్టింపు లేకుండా ఎవరికి తోచిన కామెంట్స్ వారు చేస్తున్నారు
- పైగా ఎవరికి ఏ పదవులు ఇవ్వాలో కూడా చూసి మరీ వారే ఇచ్చేస్తున్నారు
- తెలంగాణా సమాజంలోనూ సరికొత్త చర్చకు కారణమవుతున్నాయి

### బీఆర్ఎస్ శాండ్ విచ్ అయిందా ?




హైదరాబాద్ : బీఆర్ఎస్ ఎలాంటి పార్టీ ఎలా అయిపోయింది మరి. బొత్తిగా పట్టింపు లేకుండా ఎవరికి తోచిన కామెంట్స్ వారు చేస్తున్నారు. బీఆర్ఎస్ రాజకీయ భవిష్యత్తుని ఆ పార్టీ అభిప్రాయాలతో ప్రమేయం లేకుండానే వేరే పార్టీలు నిర్ణయం చేస్తున్నారు. పైగా ఎవరికి ఏ పదవులు ఇవ్వాలో కూడా చూసి మరీ వారే ఇచ్చేస్తున్నారు. మిగతా..2లో


బీఆర్ఎస్ ని కాంగ్రెస్ లో విలీనం చేస్తూ బీజేపీ నేతలు జోస్యం చెబుతూంటే లేదు బీజేపీలోనే బీఆర్ఎస్ విలీనం అని కాంగ్రెస్ నేతలు బల్ల గుద్దుతున్నారు. ఇక్కడ కామన్ పాయింట్ ఏంటి అంటే విలీనం అన్న మాటే. అంటే బీఆర్ఎస్ విలీనం తప్పదని రెండు జాతీయ పార్టీలు తేల్చేశాయన్న మాట.

## అలాంటి బీఆర్ఎస్‌నే బీజేపీలో విలీనమా?: కాంగ్రెస్‌పై బండి సంజయ్ ఫైర్



- కేసీఆర్, కేటీఆర్‌ను ప్రజలు ఛీదరించుకుంటున్నారు
- గులాబీ పార్టీ గంగలో కలిసిన పార్టీ అని దుయ్యబట్టారు
- కాంగ్రెస్ 6 గ్యారెంటీలను పక్కదోవ పట్టించడానికే విలీన ప్రచారం చేస్తున్నారు

## వైసీపీ సీనియర్ల బాధ్యతల్లో మార్పులు..!!



అమరావతి : వైసీపీలో సమూళ ప్రక్షాళన దిశగా నిర్ణయాలు జరగుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి జగన్ జిల్లాల వారీగా అవసరమైన మార్పుల పైన కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర స్థాయిలోనూ ముఖ్య నేతల బాధ్యతలను మార్పు చేయాలని నిర్ణయించారు. పార్టీ వ్యవహారాలను తానే స్వయంగా పర్యవేక్షించాలని నిర్ణయం తీసుకున్నారు. అధికార ప్రతినిధులు... జిల్లా నాయకత్వాలను పూర్తిగా పటిష్టం చేయాలని డిసైడ్ అయ్యారు. పార్టీ ముఖ్య నేతలతో చర్చించి అధికారికంగా నిర్ణయం వెల్లడించనున్నారు. మిగతా..2లో

## డాక్టర్లు నిరసన తెలపడం సబబే... కానీ డ్యూటీకి ప్రాధాన్యత ఇవ్వాలి



2లో

కోల్ కతా హత్యాచార ఘటనను ఖండించిన మంత్రి పొన్నం

సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే ఘటన అని వెల్లడి

నిందితులకు కఠిన శిక్ష పడాలని వ్యాఖ్యలు

డాక్టర్లు ఓపీ సేవలు, ఎమర్జెన్సీ సేవలకు హాజరుకావాలని విజ్ఞప్తి

# రేవంత్‌రెడ్డి 250 రోజుల పాలనపై సర్వే

- రాష్ట్రవ్యాప్తంగా 20 జిల్లాల్లో ఈనెల ఒకటో తేదీ నుంచి పదోతేదీ వరకు ప్రజల అభిప్రాయాలను ఆ సంస్థ సేకరించింది
- ప్రజలకు బాగా దగ్గరైన ముఖ్యమంత్రిగా ఆయన పేరు తెచ్చుకున్నారని సర్వే సంస్థ వెల్లడి
- 72 శాతం మంది ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు
- ప్రభుత్వం తరపున, పార్టీ తరపున బలమైన గళం వినిపిస్తుండటం రేవంత్ రెడ్డికి సానుకూల అంశాలయ్యాయి



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎ.రేవంత్ రెడ్డి తన పాలనకు 250 రోజులు పూర్తిచేసుకున్నారు. ఐదు సంవత్సరాల పరిపాలనా కాలంలో 250 రోజులు అంటే తక్కువ సమయమే అయినప్పటికీ కొన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడం, మరికొన్ని పథకాల అమలు నెమ్మదిగా జరుగుతుండటంతో ప్రజలు ఏమన ుకుంటున్నారు? ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి

## కొనసాగుతున్న ఆవర్తనం, ద్రోణి...
## హైదరాబాద్ ను ముంచెత్తిన భారీ వర్షం

మొదటి పేజి తరువాయి

తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాదు నగరాన్ని ఇవాళ కూడా వర్షం ముంచెత్తింది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈ మధ్యాహ్నం నుంచి వర్షం కురుస్తుండడంతో, పలు చోట్ల రోడ్లపైకి నీరు చేరింది. దాంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. వాహనదారులు అవస్తలు పడుతున్నారు. ఉప్పల్, హయత్ నగర్, సికింద్రాబాద్, ఎల్బీనగర్, దిల్ సుఖ్ నగర్, తార్నాక, కోఠి, సోమాజిగూడ, నాంపల్లి ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రహదారులు జలమయం కావడంతో ఎల్బీనగర్-చాదర్ ఘాట్ మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## సరిహద్దుల్లో శత్రువుల
## భరతం పట్టే ఏఐ రోబో రెడీ

మొదటి పేజి తరువాయి

దీన్ని ఉత్తర?ప్రదేశ్?లోని గోరఖ్?పూర్ ఇన్?స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్?మెంట్?(గిడా) ఇంజినీరింగ్ విద్యార్థులు తయారు చేశారు. బీసీఏ, బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న 8 మంది విద్యార్థులు ఎంతో రీసెర్చ్ చేసి ఈ రోబోను రూపొందించారు. దేశ సైనికుల భద్రత కోసం దీన్ని తయారు చేశామని వారు తెలిపారు. ఈ ఏఐ రోబో బరువు 55 కిలోలు. 6.6 అంగుళాల పొడవు ఉంటుంది. దీని ఎడమ చేయిపై 18ఎంఎం ఎలక్ట్రానిక్ మెషీన్ గన్ ఉంటుంది. ఈ రోబోను 2 కిలో మీటర్ల దూరం నుంచి సైనికులు రిమోట్ ద్వారా కంట్రోల్ చేయొచ్చు. తనకు 2 కి.మీ పరిధిలో శత్రువులను ఈ రోబో మట్టుబెట్టగలదు. ఇది 360 డిగ్రీల్లో చుట్టూ తిరుగుతూ ఏఐ టెక్నాలజీ కెమెరాలతో శత్రువులను చూసి జల్లెడ పడుతుది. మెటల్, స్టీల్, ఫైబర్?తో ఈ రోబోను రూపొందించారు. దీన్ని ఆటో, మాన్యువల్ మోడ్‌ల?లో అవసరానికి అనుగుణంగా ఆపరేట్ చేయొచ్చని విద్యార్థులు వివరించారు. గోరఖ్?పూర్ ఇన్?స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్?మెంట్? (గిడా)లో ఉన్న ఇన్నోవేషన్ సెల్? సహకారంతో 8మంది విద్యార్థులు కలిసి ఈ రోబోను తీర్చిదిద్దారు. దేశ భద్రత కోసం తమ విద్యార్థులు ఈ రోబోను తయారు చేశారని గిడా డైరెక్టర్ డాక్టర్ ఎన్?కే సింగ్ వెల్లడించారు. ఈ రోబో తయారీలో గేర్ మోటార్ ఆర్మ్స్, హై పవర్ గేర్ మోటార్, మెటల్ పైపు, కెమెరా, సర్వో మోటార్లు, ఆర్ ఎఫ్ రిమోట్ కంట్రోల్, 12 వోల్ట్ బ్యాటరీ, మోటార్ సైకిల్ విడిభాగాలు తదితర పరికరాలను ఉపయోగించా మన్నారు. దీని తయారీకి ఆరు నెలల సమయం పట్టిందని తెలిపారు. రోబో మేకింగ్ కోసం రూ.1.80 లక్షలు ఖర్చయిందని వివరించారు. "మా విద్యార్థులు తయారు చేసిన రోబోలను దేశ సరిహద్దుల్లో నిర్మించిన బంకర్లలో మోహరించవచ్చు. రోబోలో అమర్చిన సెన్సార్లు సరిహద్దులో శత్రువుల రాకకు సంబంధించిన సమాచారాన్ని కంట్రోల్ రూమ్?కు పంపిస్తుంటాయి. ఈ సమాచారం ఆధారంగా రిమోట్ కంట్రోల్‌తో రోబోను ఆపరేట్ చేయొచ్చు. దానితో శత్రువులపై దాడి చేయించవచ్చు" అని డాక్టర్ ఎన్?కే సింగ్ వివరించారు.

## ఏపీకి 'గ్రీన్ ఎనర్జీ చాంపియన్' అవార్డు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 'గ్రీన్ ఎనర్జీ చాంపియన్' అవార్డు లభించింది. ఇండియన్ విండ్ పవర్ అసోసియేషన్ 2023-24 సంవత్సరానికి గ్రీన్ ఎనర్జీ చాంపియన్ గా ఏపీని ప్రకటించింది. తమిళనాడులోని కోయంబత్తూరులో నిర్వహించిన సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ, సీఈవో ఎం. కమలాకర్ బాబు కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ సంయుక్త కార్యదర్శి లలిత్ బోరా నుంచి అవార్డు స్వీకరించారు. ఈ అవార్డు కోసం మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాలు పోటీ పడినా, ఏపీ వాటిని అధిగమించింది. కాగా, అవార్డు అందుకున్న సందర్భంగా కమలాకర్ బాబు మాట్లాడుతూ... ఈ అవార్డు ఏపీకి దక్కిందంటే ఆ ఘనత సీఎం చంద్రబాబుదేనని తెలిపారు. గతంలో 2014-19 మధ్య కాలంలో పునరుత్పాదక ఇంధన రంగంలో చేసిన కృషి ఇప్పుడు అవార్డు రావడానికి కారణమైందని వివరించారు.

## గత ఆరు నెలల్లో రూ 100 కోట్లు మింగేశారు,
## కేంద్ర మాజీ మంత్రి చింతా

మొదటి పేజి తరువాయి

అనేక అక్రమాలు జరిగాయని, ఆ అక్రమాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని కేంద్ర మాజీ మంత్రి, తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. టీటీడీలో గత ఆరు నెలల కాలంలో సుమారు రూ. 100 కోట్లకు పైగా చేతులు మారాయని, వాటిపైన విచారణ జరిపించాలని తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మనవి చేశారు. జగన్ ప్రభుత్వంలోనే దిక్కులేదు, ఇక చంద్రబాబు పట్టించుకుంటారా ?, వైసీపీ లీడర్స్ ఆదివారం తిరుపతిలో మీడియాతో మాట్లాడిన కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ గత వైసీపీ ప్రభుత్వంపై, గత టీటీడీ పాలక మండలిపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. శ్రీవారి భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను గత టీటీడీ పాలక మండలి దుర్వినియోగం చేసిందని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ ఆరోపించారు, గత పాలకమండలి టీటీడీ సత్రాలు నిర్మించడానికి రూ. 1200 కోట్లు కాంట్రాక్టు ప్రైవేట్ సంస్థకు అప్పగించిందని చింతా మోహన్ గుర్తు చేశారు. ప్రైవేట్ వ్యక్తులకు కాంట్రాక్ట్ ఇచ్చారని, అందులో రూ. 100 కోట్లకు పైగా చేతులు మారాయని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ ఆరోపించారు. దేవుడి మీద భక్తితో తిరుమలకు చేరుకున్న భక్తులు శ్రీవారి హుండీలో కానుకలు సమర్పిస్తారని, ఆ హుండీ డబ్బులను గత పాలకమండలి దుర్వినియోగం చేసిందని, ప్రజల మనోభావాలతో పడుకున్నారని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ గత టీటీడీ పాలక మండలి తీరుప మండిపడ్డారు.

జగన్ ఆ విషయంలో నెంబర్ వన్, నేను ఒప్పుకుంటా, టీడీపీ మంత్రి నిమ్మల : గత వైసీపీ

తిరుమల శ్రీవారి హుండీలో భక్తులు సమర్పించిన కానుకలను ప్రభుత్వం, టీటీడీ పాలకమండలి అపవిత్రం చేసిందని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ మండిపడ్డారు. తిరుపతిలో టీటీడీ పరిపాలనా భవనంలో జరిగిన అగ్నిప్రమాదంపై తనకు చాలా అనుమానాలు ఉన్నాయని, సమగ్ర విచారణ జరిపించి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మాజీ మంత్రి, తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్ ఆంధ్రప్రదేశ్రప్రభుత్వానికి మనవి చేశారు.

## అలాంటి బీఆర్ఎస్‌నే బీజేపీలో విలీనమా?:
## కాంగ్రెస్‌పై బండి సంజయ్ ఫైర్

హైదరాబాద్ : బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు కేంద్రమంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్. గులాబీ పార్టీ గంగలో కలిసిన పార్టీ అని దుయ్యబట్టారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసుకున్నా, ఏం ఉపయోగం లేదని తెలిపారు. అవినీతి, కుటుంబ పార్టీలకు బీజేపీ దూరంగా ఉంటుందన్నారు. కేసీఆర్, కేటీఆర్‌ను ప్రజలు చీదరించుకుంటున్నారని బండి సంజయ్ విమర్శించారు. కేసీఆర్ ప్రస్థానం కాంగ్రెస్‌తోనే మొదలైందని, బీఆర్ఎస్ త్వరలోనే కాంగ్రెస్‌లో విలీనం కాబోతుందన్నారు. అందుకే కొంతమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని చెప్పుకొచ్చారు. వారి విలీనంపై ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకునేందుకే.. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అంటూ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీకి ఎవరి మద్దతు అవసరం లేదని, ప్రజల మద్దతు ఉంటే చాలని బండి సంజయ్ తెలిపారు. 6 గ్యారెంటీలను పక్కదోవ పట్టించడానికే విలీన ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. రుణమాఫీపై రైతులు ఆందోళనలో ఉన్నారని, రైతులకు బ్యాంకుల నుంచి ఎన్‌వోసీలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన బీజేపీ పోరాడుతుందని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇది ఇలావుండగా, హైదరాబాద్ నగరంలోని సుల్తాన్ బజార్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ది యంగ్ మెన్స్ ఇంప్రూవ్‌మెంట్ సొసైటీ భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే రాజా సింగ్ తో కలిసి బండి సంజయ్ ప్రారంభించారు. 150 ఏళ్ల క్రితం ప్రారంభించిన ఈ సంస్థ.. అనేక మంది మహనీయుల మార్గదర్శకంలో కొనసాగడం అభినందనీయమన్నారు బండి సంజయ్. శ్యామ్ జీ నేతృత్వంలో ఈ భవనాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. లక్ష్యం లేకుండా ఏ సంస్థ ముందుకు సాగదని, ఈ సంస్థకు ఒక లక్ష్యం ఉందన్నారు.

## డాక్టర్లు నిరసన తెలపడం సబబే...
## కానీ డ్యూటీకి ప్రాధాన్యత ఇవ్వాలి

హైదరాబాద్: కోల్ కతాలో ఓ జూనియర్ డాక్టర్ పై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలను రగిల్చింది. దేశవ్యాప్తంగా వైద్యులు, జూనియర్ డాక్టర్లు, వైద్య సిబ్బంది నిరసనలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో, తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. కోల్ కతా హత్యాచార ఘటన దారుణం అని, సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే ఘటన అని పేర్కొన్నారు. మృతురాలి కుటుంబానికి న్యాయం జరగాలని, నిందితులకు కఠినశిక్ష పడాలని అన్నారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా డాక్టర్లు చేపట్టిన నిరసనలు సబబే అని మంత్రి పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. అయితే, విధి నిర్వహణకు కూడా డాక్టర్లు ప్రాధాన్యత ఇవ్వాలని, విధుల్లో ఉంటూనే నిరసనలు తెలపాలని విజ్ఞప్తి చేశారు. అవుట్ పేషెంట్ సేవలు (ఓపీ), ఎమర్జెన్సీ సేవలు నిలిపివేయడం వల్ల రోగులు చాలా ఇబ్బంది పడతారని వివరించారు. వైద్యులపై దాడి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని గతంలో కాంగ్రెస్ పార్టీ చట్టం తీసుకువచ్చిందని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్ల రుణం

మొదటి పేజి తరువాయి



ఇందులో భాగంగా ఏపీలో 'ఏ' అంటే అమరావతి, 'పీ' అంటే పోలవరం అని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్ల రుణం ఇప్పించేందుకు సహకరిస్తామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో గుడ్ న్యూస్ వచ్చేసింది! అవును... ఇటీవల బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం ప్రతి పాదించిన మేరకు అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్ల రుణం ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంక్ సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ (ఏడీబీ)తో కలిసి ఈ మొత్తాని మంజూరు చేయనుందన్ని సమాచారం. ఇదే క్రమంలో... భవిష్యత్తులో మరింత ఆర్థికసాయం అందించే దిశగానూ చర్చలు జరుగు తున్నాయని అంటున్నారు. ఈ నేప థ్యంలో... ప్రపంచ బ్యాంక్, ఏడీబీలకు చెందిన చెరో పదిమందితో కూడిన ప్రతినిధుల బృందం ఈ నెల 19 నుంచి 27వ తేదీ వరకూ అమరావతిలో పర్యటించనుంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభ ుత్వం, సీఆర్డీయే అధికారులతోనూ చర్చించనుంది. ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకూ ఇప్పటికే ప్రపంచ బ్యాంకుకు చెందిన నలుగురు ప్రతినిధుల బృందం అమరావతిలో పర్యటించింది. ఇదే సమయంలో సీఎం చంద్రబాబుతోనూ సమావేశమైంది. కేంద్రం సూచన మేరకే ఏ డీబీతో కలిసి ప్రపంచబ్యాంకు ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి రుణం ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని అంటున్నారు. వాస్తవానికి 2019కి ముందే రుణం మంజూరుకు అవసరమైన కసరత్తులు చాలా వరకూ పూర్తైన పరిస్థితి. దీంతో.. ఇప్పుడు మిగిలిన ప్రక్రియలను వేగంగా ముగించి, వీలైనంత త్వరగా మంజూరు చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. కాగా... 2019కి ముందే రాజధాని నిర్మాణానికి ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్ మెంట్ బ్యాంక్ (ఏఈఈఇబీ) తో కలిసి తొలి విడతలో రూ.3,500 కోట్ల రుణం ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంక్ ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అందుకు అవసరమైన ప్రక్రియ ముగిసిన తర్వాత ప్రభుత్వం మారింది. ఈ నేపథ్యంలో.. అమరావతికి రుణం అవసరం లేదని అప్పటి సీఎం జగన్ కేంద్ర ఆర్థిక శాఖకు చెప్పడంతో ఈ ప్రక్రియ నిలిచిపోయిందని అంటారు.

# ఒక వైపు కాంగ్రెస్ మరో వైపు బీజేపీ బీఆర్ఎస్ తో చెలగాటం

మొదటి పేజి తరువాయి




బొత్తిగా పట్టింపు లేకుండా ఎవరికి తోచిన కామెంట్స్ వారు చేస్తున్నారు. బీఆర్ఎస్ రాజకీయ భవిష్యత్తుని ఆ పార్టీ అభిప్రాయాలతో ప్రమేయం లేకుండానే వేరే పార్టీలు నిర్ణయం చేస్తున్నారు. పైగా ఎవరికి ఏ పదవులు ఇవ్వాలో కూడా చూసి మరీ వారే ఇచ్చేస్తున్నారు. బీఆర్ఎస్ రాజకీయ ప్రస్థానంలో చూస్తే ఇవి చాలా చేదు రోజులుగానే చెప్పాలని అంటున్నారు. ఒక వైపు కాంగ్రెస్ మరో వైపు బీజేపీ బీఆర్ఎస్ తో చెలగాట మాడుతున్నాయి. ఈ మధ్యన పడి సాండ్ విచ్ మాదిరిగా బీఆర్ఎస్ నలిగిపోతోంది. బీఆర్ఎస్ ని కాంగ్రెస్ లో విలీనం చేస్తూ బీజేపీ నేతలు జోస్యం చెబుతూంటే లేదు బీజేపీలోనే బీఆర్ఎస్ విలీనం అని కాంగ్రెస్ నేతలు బల్ల గుద్దుతున్నారు. ఇక్కడ కామన్ పాయింట్ ఏంటి అంటే విలీనం అన్న మాటే. అంటే బీఆర్ఎస్ విలీనం తప్పదని రెండు జాతీయ పార్టీలు తేల్చేశాయన్న మాట. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇంటి నుంచి బయటకు రాకపోవడం, గత ఆరు నెలలుగా ఆయన కుమార్తె కవిత జైలులో ఉండడం, కేటీఆర్ హరీష్ రావులు పార్టీని ముందుకు నడిపించ లేకపోవడం బీఆర్ఎస్ నుంచి నేతలు ఎమ్మెల్యేలు ఇతర పార్టీల వైపు చూడడంతో పాటు ఆ పార్టీకి ఉన్న అనివార్యతను పసిగట్టి లేదా ఊహించి ఈ విధంగా విలీనం ప్రస్తావనను తెర మీదకు తెస్తున్నారు అని అంటున్నారు. కావాలని చేస్తున్నారా లేక వ్యూ హాత్మకంగా చేస్తున్నారా లేక బీఆర్ఎస్ ని బదనాం చేయడం ద్వారా ఆ పార్టీ క్యాడర్ ని డీ మోరలైజ్ చేయడానికి చేస్తున్నారా అన్నది అయితే అర్థం కావడం లేదు కానీ బీఆర్ఎస్ మాత్రం కాంగ్రెస్ బీజేపీ ల మధ్య కొట్టుమిట్టాడుతోంది. ఒకరు కేంద్రంలో అధికారంలో ఉన్నారు. మరొకరు తెలంగాణాలో అధికారం చలాయిస్తున్నారు. దాంతో ఈ రెండు బలమైన అధికార పార్టీలతో ఒకే సమయంలో పోరాడడం బీఆర్ఎస్ కి కత్తి మీద సాముగా మారుతోంది. వ్యూహాలు అన్నీ ఊటబావిలో ఊట ఎండిపోయిన చందాన ఆవిరి అయిన సందర్భంలో బీఆర్ఎస్ చాలా సార్లు చేష్టలుడిగి చూస్తోంది. నిజంగా బీఆర్ఎస్ విలీనం అంటూ గత కొన్నాళ్ళుగా అదే పనిగా ప్రచారం సాగుతున్నా ఆ పార్టీ ఏమీ చేయలేని పరిస్థితులలోకి నెట్టబడింది అంటే కనుక బీఆర్ఎస్ కచ్చితంగా సాండ్ విచ్ గానే మిగిలింది అని అంటున్నారు. ఒకే రోజు రెండు జాతీయ పార్టీలు అందులో ఇద్దరు ప్రముఖ నేతలు బీఆర్ఎస్ విలీనం అంటూ చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీలో కలకలం రేపుతున్నాయి. అదే సమయంలో క్యాడర్ లో సైతం కొత్త డౌట్లు తెచ్చి పెడుతున్నాయి. అదే విధంగా తెలంగాణా సమాజంలోనూ సరికొత్త చర్చకు కారణమవుతున్నాయి. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అన్నది ఎవరో కాదు తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి ఆయన చెప్పిన టైం ప్లేస్ కనుక చూస్తే ఢిల్లీ నుంచే ఈ స్టేట్మెంట్ ఇచ్చారు. ఇక మరొకరు బీజేపీకి చెందిన కీలక నేత కేంద్ర మంత్రి బండి సంజయ్. ఆయన బీఆర్ఎస్ వెళ్ళి కాంగ్రెస్ లో కలుస్తుందని తనదైన జోస్యం వదిలారు. అటు రేవంత్ రెడ్డి కానీ ఇటు బండి సంజయ్ కానీ బీఆర్ఎస్ ఎందుకు విలీనం అవుతుంది దానికి గల నేపధ్యాలు అనివార్యతలు కూడా చెబుతూ లాజిక్ కి అందేలాగానే కామెంట్స్ చేశారు. దాంతోనే తెలంగాణా ప్రజలలో సైతం కొత్త సందేహాలు పుట్టుకుని వస్తున్నాయి. ఈ ఇద్దరిలో ఎవరిని నమ్మాలి అన్నదే ప్రజలకు కలుగుతున్న ధర్మ సందేహం. నిప్పు లేనిదే పొగ రాదు అని అంవెనక జరుగుతోంది అని నమ్మే వారూ ఎక్కువగానే ఉన్నారు. నిజంగా అదేటారు. గత కొంతకాలంగా బీఆర్ఎస్ విలీనం మీద అదే పనిగా ప్రచారం సాగుతోంది అంటే ఏదో తెర జరుగుతుందా బీఆర్ఎస్ విలీనం తప్పదా అన్నదే ప్రజలకు పట్టుకున్న డౌట్. బీఆర్ఎస్ అయితే సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేస్తాం కానీ విలీనం ఎందుకు చేస్తామని అంటోంది. చూద్దాం మరి ఏమి జరుగుతుందో.

## వైసీపీ సీనియర్ల బాధ్యతల్లో మార్పులు..!!

మొదటి పేజి తరువాయి

రాష్ట్రా స్థాయిలోనూ ముఖ్య నేతల బాధ్యతలను మార్పు చేయాలని నిర్ణయించారు. పార్టీ వ్యవహారాలను తానే స్వయంగా పర్యవేక్షించాలని నిర్ణయం తీసుకున్నారు. అధికార ప్రతినిధులు... జిల్లా నాయకత్వాలను పూర్తిగా పటిష్టం చేయాలని డిసైడ్ అయ్యారు. పార్టీ ముఖ్య నేతలతో చర్చించి అధికారికంగా నిర్ణయం వెల్లడించనున్నారు.

కసరత్తు

తాజా అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ 11 సీట్లకే పరిమితం అయింది. ప్రజలతో పాటుగా పార్టీ కేడర్ తో జగన్ దూరంగా ఉండటమే ఓటమికి ప్రధాన కారణాల్లో ఒకటిగా చెబుతున్నారు. జగన్ కోటరీలో ఉన్న ముఖ్య నేతల వ్యవహార శైలి సైతం ప్రధాన కారణంగా విశ్లేషిస్తున్నారు. సజ్జల, ధనుజంయ్ రెడ్డి లాంటి వారి తీరు పైన సొంత పార్టీ నేతలే విమర్శలు చేస్తున్నారు. దీంతో..ఫలితాల తరువాత పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నా.. సజ్జల మీడియా సమావేశాలు..కీలక నిర్ణయాలకు దూరంగా ఉంటున్నారు.

నివేదికలు

ఇప్పుడు పార్టీ అనుబంధ సంఘాలతో పాటుగా మీడియా వ్యవహారాలను తిరిగి విజయ సాయిరెడ్డికి అప్పగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అదే సమయంలో జిల్లాల్లో ఏరి కోరి ఎంపిక చేసిన అధ్యక్షులు ప్రస్తుతం పలు కార్పోరేషన్లు..మున్సిపాల్టీలను టీడీపీ కైవసం చేసుకొనే ప్రయత్నం చేస్తున్నా...సమర్ధవంతంగా వ్యవహరించటం లేదనే అభిప్రాయం ఉంది. ఎన్నికల సమయం నుంచి కొందరు జిల్లా అధ్యక్షుల తీరు పైన ఫిర్యాదులు ఉన్నాయి. దీంతో..ఇప్పుడు అయిదు జిల్లాలు మినహా మిగిలిన జిల్లాల అధ్యక్షుల మార్పు ఖాయమైందని సమాచారం.

నిర్ణయాలు

జిల్లాల్లో పార్టీ నేతలను ముందుగా యాక్టివ్ చేయాలని జగన్ నిర్ణయించారు. ఆ తరువాత జిల్లాల పర్యటనలకు జగన్ సిద్దం అవుతున్నారు. ఇక నియోజకవర్గాల్లో ఎన్నికల సమయంలో పెద్ద ఎత్తున ఇంఛార్జ్ ల ను మార్పు చేసారు. ఇప్పుడు నియోజవర్గాల వారీగానూ జగన్ పరిస్థితిని ఆరా తీస్తున్నారు. కడప జిల్లా పరిషత్ స్వాధీనం కోసం టీడీపీ ప్రయత్నాలు చేస్తోంది. దీంతో...జిల్లాకు చెందిన పార్టీ జెడ్పీటీసీలతో ఈ నెల 21 న జగన్ సమావేశం ఏర్పాటు చేసారు. పార్టీ కార్యాలయంలో జగన్ కేడర్ కు అందుబాటులో ఉండటంతో పాటుగా యాక్టివ్ గా ఉండే నేతలకు కీలక బాధ్యతలు అప్పగింతకు సిద్దమయ్యారు.

## రేవంత్‌రెడ్డి 250 రోజుల పాలనపై సర్వే

మొదటి పేజి తరువాయి

ఐదు సంవత్సరాల పరిపాలనా కాలంలో 250 రోజులు అంటే తక్కువ సమయమే అయినప్పటికీ కొన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడం, మరికొన్ని పథకాల అమలు నెమ్మదిగా జరుగుతుండటంతో ప్రజలు ఏమనుకుంటున్నారు? ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పనితీరు ఎలా ఉంది? అనే అంశాలపై తెలంగాణలో ఓ సంస్థ సర్వే చేపట్టింది.

20 జిల్లాల్లో అభిప్రాయాలు

రాష్ట్రవ్యాప్తంగా 20 జిల్లాల్లో ఈనెల ఒకటో తేదీ నుంచి పదోతేదీ వరకు ప్రజల అభిప్రాయాలను ఆ సంస్థ సేకరించింది. ఇందులో 72 శాతం మంది ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. మెజారిటీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలనపై సానుకూలంగా స్పందించారని, ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు తోడు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పనితీరు చాలా బాగుందని, ప్రజలకు బాగా దగ్గరైన ముఖ్యమంత్రిగా ఆయన పేరు తెచ్చుకున్నారని సర్వే సంస్థ వెల్లడించింది. పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నప్పటికీ ప్రధానంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి మాత్రం ఎక్కువ మార్కులు పడ్డాయి.

వెంటనే స్పందించడం కలిసొస్తోంది

నిరాడంబరంగా ఉండటం, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండటంతోపాటు ఏ విషయంపైనా వెంటనే స్పందించడంతోపాటు ప్రభుత్వం తరఫున, పార్టీ తరఫున బలమైన గళం వినిపిస్తుండటం రేవంత్ రెడ్డికి సానుకూల అంశాలయ్యాయి. రైతు రుణమాఫీ బాగా కలిసివచ్చింది. ఈ విషయంలో గ్రామీణ ప్రాంతాల్లోని రైతాంగం కాంగ్రెస్ సర్కారువైపే మొగ్గుచూపింది. విద్యార్థులు, నిరుద్యోగుల నుంచి కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి సానుకూలతే నమోదైంది. ఆడంబరాలకు దూరంగా ఉండటం ప్రస్తుత ప్రభుత్వానికి బాగా కలిసివచ్చింది.

ఆర్టీసీ ఎంతో మేలు చేసింది

రాజీవ్ ఆరోగ్యశ్రీ కవరేజ్ ను రూ.10 లక్షలకు పెంచడం, అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం.. ఈ రెండు అంశాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరకు చేర్చిందని సర్వే సంస్థ పేర్కొంది. ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే ప్రజల నుంచి భారీ మద్దతు దొరకడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీలు తమ ప్రభుత్వానికి మంచి మార్కులు వచ్చేలా చేశాయన్నారు.

## సీఎం చంద్రబాబు గారూ... గ్రూప్-1 ప్రిలిమ్స్
## అభ్యర్థుల తరఫున మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాం

మొదటి పేజి తరువాయి

గ్రూప్-1 మెయిన్స్ కు సైతం పరిగణనలోకి తీసుకోవాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి ట్వీట్ చేశారు. "సీఎం చంద్రబాబు గారూ... గ్రూప్-1 ప్రిలిమ్స్ రాసిన అభ్యర్థుల పక్షాన మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాం. గ్రూప్-1 మెయిన్స్ లోనూ 1:100 నిష్పత్తిలో అభ్యర్థుల ఎంపిక చేపట్టాలని కోరుతున్నాం. గ్రూప్-2, గ్రూప్-1 పరీక్షలకు మధ్య సమయం తక్కువగా ఉండడం, కేవలం మూడు వారాల వ్యవధిలోనే రెండు పరీక్షలు నిర్వహించడం, గ్రూప్-1 సిలబస్ ను రివిజన్ చేయలేకపోవడం, కొత్త సిలబస్ అని చెప్పి పాత సిలబస్ లోనే ప్రిలిమ్స్ పరీక్షలు పెట్టడం వంటి కారణాలతో నష్టపోయామని అభ్యర్థులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఇది అభ్యర్థుల జీవితాలకు సంబంధించిన అంశం... కాబట్టి దీనిపై వెంటనే సాధ్యాసాధ్యాలు పరిశీలించి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరుతున్నాం" అని షర్మిల తన లేఖలో పేర్కొన్నారు. గ్రూప్-1 అభ్యర్థులు తనకు రాసిన లేఖను కూడా షర్మిల పంచుకున్నారు.

## రాహుల్, ఖర్గేకు కేటీఆర్ లేఖ - బిగ్ టర్న్..!!

మొదటి పేజి తరువాయి



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ గుర్తు చేస్తూ..అమలులో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును వివరించారు. రాష్ట్రంలో రుణమాఫీ అందని లక్షలాది మంది రైతుల తరఫున ఈ లేఖ రాస్తున్నానని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా రోడ్లపై ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. రైతులందరికీ రుణమాఫీ చేయకుంటే వారి తరఫున కాంగ్రెస్ పార్టీపై పోరాడతామని ఆ లేఖ ద్వారా హెచ్చరించారు.

హామీ ఇచ్చారు

కేటీఆర్ తన లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట రైతులకు రెండు లక్షల రుణమాఫీ హామీ ఇచ్చారని గుర్తు చేసారు. కానీ ఈ ప్రభుత్వం అనేక షరతులు పెట్టి 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. 40 వేల కోట్ల రూపాయల రుణమాఫీ అని చెప్పి కేవలం 17 వేల కోట్ల రుణమాఫీతో రైతులను నట్టేట ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని రైతులందరికీ రుణమాఫీ చేయాలని తన లేఖలో డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా రోడ్లపై ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు.

రైతలకు మోసం


రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైఫల్యాలతో ముఖ్యంగా ప్రభుత్వం ఘనంగా చెప్పుకుంటున్న రైతు రుణమాఫీ మోసం వలన లక్షలాదిమంది రైతులు తీవ్రమైన ఆవేదనలో ఉన్నారున్నారు. కనీసం 40 శాతం కూడా రుణమాఫీ పూర్తిచేయకుండానే వందశాతం రుణమాఫీ పూర్తయిపోయిందని ప్రకటించడం వందకు వందశాతం అబద్ధంగా పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు లక్షరూపాయల రుణమాఫీ చేస్తేనే 17 వేల కోట్లు ఖర్చయిందని..ఏకంగా 36 లక్షల మంది రైతులు రుణవిముక్తులై లబ్ది చేకూరిందన్నారు.

పోరాటం చేస్తాం

కాంగ్రెస్ చెబుతున్నట్టు రెండు లక్షల రుణమాఫీ పూర్తయితే.. లబ్దిదారుల వాలి. కానీ సంఖ్యతోపాటు రుణమాఫీ మొత్తం పెరగాలి, దాదాపు రెట్టింపు కాకేవలం 17,900 కోట్లతో రెండు లక్షల రుణమాఫీని పూర్తిచేశామనడం ముఖ్యమంత్రి డొల్లవాదనకు నిదర్శనమన్నారు. 47 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి 22 లక్షల మందికి తూతూమంత్రంగా చేయడం.. కాంగ్రెస్ సర్కారు అసమర్థతకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోందని ఆరోపించారు. 40 శాతం కూడా రుణమాఫీ చేయకుండా.. లక్షలాది మంది రైతులను నట్టేట ముంచి ప్రక్రియ పూర్తయిందని సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేయడంతో.. యావత్ తెలంగాణ ఇవాళ రైతుల ఆందోళనలతో అట్టుడుకుతోందని కేటీఆర్ లేఖలో వివరించారు.

# జనసేన కార్యాలయంలో నవీన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి






టీ నర్సాపురం **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా టీ .నరసాపురం మండలం జనసేన పార్టీ ప్రోగ్రామింగ్ కమిటీ మెంబర్ చింతలపూడి నవీన్ జన్మదిన వేడుకలు పార్టీ మండల కార్యాలయంలో జన సైనికుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. పార్టీ బలోపేతానికి దశాబ్దం నుంచి కష్టపడుతూ అందరిని సమన్వయం తో ముందుకు నడిపిస్తూ మండల అధ్యక్షుడు అడపా నాగరాజు కి అండగా ఉంటూ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గెలుపులో ముఖ్య పాత్ర వహించిన టి .నరసాపురం మండల ప్రోగ్రామింగ్ కమిటీ మెంబర్ గా ఉన్నటువంటి చింతలపూడి నవీన్, అలాగే ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితుడుగా పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు మండల అధ్యక్షుడు కి తోడుగా జనసైనికులకు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ జనసేన మండల నాయకులు అండగా ఉంటూ ఏ కష్టం వచ్చినా నేనున్నాను అంటూ వాళ్లకు ఒక భరోసా కల్పించినటువంటి వ్యక్తి నవీన్, రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికల్లో గెలుపుకు కృషి చేస్తూ ఇంకా మంచి ఉన్నతమైన స్థానంలో ఉండాలని,జనసేన మండల పార్టీ తరపున జన సైనికులకు అండగా ఉండాలని మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటూ జన సైనికులు ముందుండి నడిపించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న జనసైనికులు, ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు అడప నాగరాజు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ, 25 కిలోల బియ్యం సాయం...



రామగుండం **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ, డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన ఈఎస్సార్ టీవీ చానల్ రిపోర్టర్ గూడూరి లవన్ కుమార్ తండ్రి బుచ్చిరాజం (70) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, "సమతా సైనిక దళ్" రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ , రామగుండం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పర్కాల లక్ష్మీనారాయణ లు, రామగుండం ప్రెస్ క్లబ్ సభ్యులతో, సమతా సైనిక దళ్ సభ్యులతో కలిసి మృతుని కుటుంబాన్ని సోమవారం నాడు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడు బుచ్చి రాజం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తక్షణ సహాయంగా 25 కిలోల బియ్యం అందజేశారు. మృతుని కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యులు చీమల ఆనంద్, మాదరవేణి మధు, జిమ్మిడి అశోక్, దొడ్డే శ్రీనివాస వర్మ, చందనగిరి కుమార్, రామగుండం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పర్కాల లక్ష్మీనారాయణ గౌడ్, సభ్యులు వెన్నెల శ్రీనివాస్, మహంకాళి సంపత్, పోతుల జాన్, మామిడిపల్లి శ్రీనివాస్, ఆవుల రాజేష్ యాదవ్, నంబయ్య, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి....

### ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు భూషిపాక సంతోష్ మహారాజ్....



రామగుండం **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల కోసం అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరన్ని సందర్శించి, సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత, ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు భూష్పక సంతోష్ మహారాజ్ మాట్లాడుతూ, కార్మికులు తమవెంట లేబర్ కార్డు, ఆధార్ కార్డుతో శిబిరాలకు వచ్చి రక్త పరీక్షలు, ఈసీజీ, వినికిడి లోపం వంటి వైద్య పరీక్షలు చేసుకోవచ్చున్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు, భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డు పొందిన ప్రతి ఒక్కరూ ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవచ్చని, ఏవైనా వ్యాధులు నిర్ధారణ అయితే సంబంధిత ఆసుపత్రులకు సిపారసు చేస్తారని తెలంగాణ కార్మిక శాఖ వెల్లడించిన విషయాన్ని మర్చిపోవద్దు. ఈ నిర్ణయం ద్వారా లేబర్ కార్డుదారులకు రూ.10 వేల వరకు ఖరీదు చేసే 50 రకాల పరీక్షలు ఉచితంగా అందనున్నాయి. దీని కోసం ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఈసీజీ, బీపీ, ఊపిరితిత్తులు, కంటి చూపు, చెవి, ముక్కు, గొంతు, రక్తం, మూత్రం, షుగర్ పరీక్షలు నిర్వహించనున్నారు. వీటి ద్వారా ఏవైనా ఆరోగ్య సమస్యలను గుర్తిస్తే హైదరాబాద్ వంటి నగరాల్లోని ప్రధాన ఆసుపత్రులకు పంపిస్తారు. చిన్న చిన్న సమస్యలకు స్థానిక ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తారు. లేబర్ కార్డు లేని వారు ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, 2 ఫొటోలు తీసుకుని గ్రామ పంచాయతీకి వెళితే పేరు నమోదు చేస్తారు. కార్మికులు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ రమాదేవి, కార్తీక్ ,గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి,ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలుస్తారు..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం,**ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** సబ్బండ వర్గాలకు రాజకీయ,సామాజిక సమానత్వం కోసం పాపన్న గారు చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మియపూర్ అల్విన్ కాలనీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న గౌడ్ గారి జయంతి సందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, ,మాజీ కార్పొరేటర్ శ్రీ.అశోక్ గౌడ్, ,నియోజకవర్గ నాయకులతో కలిసి వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కృషిని,పోషించిన చారిత్రక పాత్రను స్మరించుకున్నారు,కుల,మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాడడం గొప్ప విషయమన్నారు. విశ్వకీర్తిని పొందిన పాపన్న గొప్పతనాన్ని స్మరించుకునేందుకు ప్రతి ఏటా వారి జయంతి,వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహిస్తున్నదని తెలిపారు.తెలంగాణ స్వయం పాలనలో సబ్బండ వర్గాలకు రాజకీయ అధికారంలో భాగస్వామ్యం లభించిందని,స్వరాష్ట్రంలో వేలాది మంది దళిత,బహుజన బిడ్డలను నాయకులుగా తీర్చిదిద్దడం ద్వారా పాపన్నగౌడ్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ,రాష్ట్రంలో అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ గౌడ్ సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్,ఓం ప్రకాష్ గౌడ్,మూల వెంకటేష్ గౌడ్,కనకమామిడీ నరేందర్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,రచమల్ల వెంకటేష్ గౌడ్,యాదగిరి గౌడ్,కరుణాకర్ గౌడ్,పుట్టా వినయ్ కుమార్ గౌడ్,ఏకాంత్ గౌడ్,నాగులు గౌడ్,సురేష్ గౌడ్,కూన సత్యం గౌడ్,రక్తపు శ్రవణ్ గౌడ్,మూల అనిల్ గౌడ్,విజయభాస్కర్ రెడ్డి,నవీన్ రెడ్డి,యల్లమంచి ఉదయ్ కుమర్,రామచందర్ గౌడ్,రవి కుమార్ గౌడ్,రాజు గౌడ్,శ్రీనివాస్ గౌడ్,జనార్దన్ గౌడ్,మహిళలు కల్పన గౌడ్,శిరీష సత్తుర్,మహాలక్ష్మి,శ్రావణి,స్వప్న గౌడ్ పాల్గొన్నారు..

# సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి ఉత్సవాలు ఘనంగా..!!

### -బడుగుబలహీనవర్గాలు సర్దార్ సర్వాయి పాపన్న పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని..!!

### -జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు..!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవాలను వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. సర్వాయి పాపన్న సాధారణ కుటుంబంలో జన్మించి పశు వుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో భాగంగా అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం



సలిపిన మహాయోధుడని అన్నారు. ఎటువంటి అండదండలు లేకుండా బడుగు కులాలను ఏకం చేసి భూస్వాములు, మొగల్ లు శిస్తుల రూపంలో పన్నుల వసూల్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమంలో వారికి అండగా నిలిచి పోరాటం చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల విద్యార్థినీ, విద్యార్థులు దేశభక్తి పాటలను ఆలపించారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ వసతి గృహాల బాల, బాలికలకు నోటు పుస్తకాలు, పెన్నులను బహుకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కె.ఉపేందర్, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భీమరాజు, వసతి గృహ సంక్షేమ అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, వసతి గృహ సిబ్బంది, బాల, బాలికలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

### ఆత్మకూరులో జయంతి నిర్వహించిన అభిమానులు



ఆత్మకూర్ **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** వనపర్తి జిల్లా అమరచింత మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి 71 వ జయంతి వేడుకలను వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలో ఆదివారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర దయాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ అమరచింతకు ఎమ్మెల్యేగా కొత్తకోట దయాకర్ రెడ్డి సారథ్యం వహించి అమరచింత ను అభివృద్ధి పథంలో లో నడిపిన ఘనత ఆయనకు దక్కిందన్నారు. నీటిపారుదల శాఖపై ఆయనకు మంచి పట్టు ఉందన్నారు. సాగునీరు తాగునీరు ప్రజలకు అందుబాటులో ఉంచారని గుర్తు చేశారు. అమరచింతలో శిరిడి సాయి కాంప్లెక్స్ నిర్మాణం ఆత్మకూరులో దక్షిణ భారతదేశంలోని పెద్దదైన శిరిడి సాయి దేవాలయం నిర్మించారని జూరాల ప్రాజెక్టు నుండి సాగునీటిని ఇతర ప్రాంతాలకు తరలించిన చరిత్ర దయాకర్ రెడ్డికి ఉందని అన్నారు. జయంతి వేడుకల్లో దయాకర్ రెడ్డి తనయుడు కార్తీక్ రెడ్డి నాయకులు రామ లక్ష్మారెడ్డి ఎస్టిడి శ్రీనివాసులు గాలి పంపు శ్రీను కొత్తూరు వెంకటేష్ తులసి రాజు యాదవ్ రవీందర్ రెడ్డి

# భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)వనపర్తి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు



వనపర్తి జిల్లా **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని యాదవ భవన్ లో ఆదివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. సిపిఐ వనపర్తి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా అరుణ పతాకాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహా ఆవిష్కరించారు. కళాకారులు విప్లవ గేయాలు ఆలపించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కే. విజయరాములు గారు జిల్లా పార్టీ నిర్మాణం, రాజకీయ కార్యకలాపాల నివేదిక ను ప్రవేశపెట్టారు.నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు సిపిఐ జిల్లా నాయకులు శ్రీహరి అధ్యక్షతన కొనసాగుతున్నాయి.

# అతి క్రూరంగా మహిళ హత్య

### కాళ్లు చేతులు తల మొండెం వేరై ఉన్న మహిళ మృతదేహం



ఏలేశ్వరం, **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** అతి క్రూరంగా మహిళ హత్య చేయబడిన దుర్ఘటన ఏలేశ్వరం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని ఏలేరు రిజర్వాయర్ కి ఇన్ఫోగా వచ్చే మద్రివీడు కాలువలో మహిళ మృతదేహం ఉన్నట్లు అందిన సమాచారం మేరకు ఏలేశ్వరం ఎస్సై, సిబ్బంది, ప్రత్తిపాడు సిఐలు శనివారం సాయంత్రం 6 గంటలకు మద్రివీడు గ్రామానికి వెళ్లారు. కానీ అక్కడ ఒక స్త్రీ యొక్క కాళ్ళు ,చేతులు , తలభాగం లేని మొండెం మద్రి వీడు కాలువలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కానీ ఇంతలోనే అడ్డతీగల మండలానికి చెందిన



ప్రాంతంలో ఆ స్త్రీ యొక్క తలభాగం ఆ ప్రాంత పోలీసులు గుర్తించడంతో కేసు అడ్డతీగల మండలానికి చెందినది అయింది. మండంల పోలీసులు దర్యాప్తు చేయడం కష్టం కాబట్టి, తల భాగం దొరికిన పోలీస్ లిమిట్స్ లోనే కేసు దర్యాప్తుకు వీలవుతుందని స్థానిక పోలీసులు తెలిపారు. సుమారు 25 సంవత్సరాల వయసున్న మహిళ మృతదేహం కావచ్చు అని స్థానిక పోలీసులు తెలిపారు.

# సిరిపురంలో పొలంబడి శిక్షణ కార్యక్రమం



ఏలేశ్వరం, **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :**ఏలేశ్వరం మండలంలోని సిరిపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని బి జ్యోతి ఆధ్వర్యంలో నాలుగవ వారం పొలంబడి శిక్షణ(జిఏపి)కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని బి జ్యోతి మాట్లాడుతూ సమగ్ర పంట యజమాన్యంలో భాగంగా సమగ్ర ఎరువుల యజమాన్యం, భాగస్వామ్య కార్యచరణ ప్రణాళిక గూర్చి చాటల రూపంలో రైతులకు వివరించడం జరిగిందని, దీనిలో భాగంగా రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా మేనేజర్ బి నాగేశ్వరరావు సహకారంతో అజోల్ల పెంపకమునకు కావలసిన కుండీ నిర్మాణము చేయించి దాని వినియోగం వలన లాభాలను గురించి వివరించి పొలంబడి ప్లాట్ నందు అజోళ్లను వేయడం జరిగిందని, తదుపరి భాగస్వామ్య కార్యాచరణ ప్రణాళిక నందు రైతులను క్షేత్రస్థాయిలో భాగస్వామ్యులను చేసి ఒక ఎకరం పొలం నందు ఒక చదరపు కిలోమీటర్లు ఉన్న ఆకుల కత్తిరింపు 25శాతము, పిలక తొలగింపు 10 శాతము చేయించడం జరిగిందన్నారు. అంతేకాకుండా మరి ఒక చదరపు కిలోమీటర్లు కంట్రోల్ ప్లాట్ నందు




ఎటువంటి ఆకులు గానీ, పిలకలు గానీ తొలగించకుండా తర్వాత వారం వచ్చి చూస్తే తొలగించిన స్థలంలో కంట్రోల్ ప్లాట్ లోని మొక్కలను సమాన ఎత్తు, సమాన పిలకలు కలిగే ఉండటం గూర్చి క్లుప్తంగా వివరించడం జరిగిందన్నారు. తదుపరి ద్రవ జీవామృతం తయారీ విధానం, వాడకం గురించి డెమో రూపంలో రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ కృషి చేయాలి



ఏలేశ్వరం,**ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** ఏలేశ్వరం మండలంలోని జె.అన్నవరం గ్రామంలో మండల ప్రధాన కార్యదర్శి బంధం అనిల్ కుమార్ స్వగృహంలో స్వగృహంలో మండల అధ్యక్షుడు కూరాకుల రాజా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి కాకినాడ జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు, ప్రతిపాడు నియోజకవర్గ కన్వీనర్ సింగిలిదేవి సత్తిరాజు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మడి వెంకటరావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ కృషి చేయాలని, పార్టీని పార్టీని క్రమశిక్షణ,నిబద్ధతతో కూడిన వారు ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు దృష్టికి తీసుకుని వచ్చే ప్రయత్నం చేయాలన్నారు. అనంతరం నియోజవర్గ కన్వీనర్ సింగిలిదేవి సత్తిరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ అందుబాటులోకి వచ్చేలా కార్యకర్తలు ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. రైతులందరూ కూడా వారు వేసిన పంటలను రైతు భరోసా కేంద్రాలలో ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని రైతు సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. మండల అధ్యక్షుడు కూరాకుల రాజ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా మండల కమిటీ సభ్యులందరూ కూడా సమావేశంలో విధిగా సమావేశాలకు తప్పక పాల్గొనాలని కమిటీ సభ్యులందరికీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చ ఉపాధ్యక్షులు కోట నూకరాజు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఏనుగు ధర్మరాజు,మండల ఉపాధ్యక్షుడు పతివాడ వెంకటేశ్వరరావు,జంగారెడ్డి వీరభద్రరావు, కార్యవర్గ సభ్యులు గండేపల్లి శ్రీను, ఏనుగు సుబ్రహ్మణ్యం,తోట రామకృష్ణ,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ధ్య పాపం పుట్టినరోజు సందర్భంగా పేదలకు భోజనం పంపిణీ



పొదిలి **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** ప్రకాశం జిల్లా పొదిలి బెస్త పాలెం మొదటి లైన్ లో నివసిస్తున్న కళ్యాణ్ మరియు సుష్మిత గారి పాప ఆర్య పుట్టినరోజు సందర్భంగా మిగిలిన భోజనాన్ని వృధా పోనివ్వకుండా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సభ్యులకు అందివ్వడం జరిగింది ఈ భోజనాన్ని పొదిలి ఆర్టీసీ డిపో ఆవరణలో నివసిస్తున్న యాజకులకు మరియు పేదలకు అందించడం జరిగింది భోజనం అందుకున్న పేదలు పాపని మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం జరిగింది

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ

### నేడు రాఖీ పండుగ సందర్భంగా ప్రత్యేక కథనం



నర్వ **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** కులమతాల పట్టింపు లేదు, బీదా గొప్పా అన్న బేధం లేదు, వయసుతో సంబంధం లేదు.రాఖీ వచ్చిందంటే చాలు,దేశమంతా సోదరమయంగా మారిపోతుంది. నువ్వు చల్లగా ఉండాలి సోదరా అంటూ ఆడవాళ్లు రాఖీ కడితే, నీ కోసం నేనున్నాను అన్న అండని మగవారు అందిస్తారు. రక్షా బంధన్ ఓ ప్రవిత్ర బంధం.సోదరి కట్టే రాఖీ.సోదరుడిపై గల అమితమైన ప్రేమకు ఓ తీపిగుర్తు. ఆడబిడ్డలకు తల్లిదండ్రుల తర్వాత తోడబుట్టిన వాడు ముఖ్యం. అక్కా,చెల్లెల్ల సుఖ సంతోషాలలో సకల సౌభాగ్యాలలో తోడు నీడగా ఉంటాడు సోదరుడు. అనుక్షణం కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీఇస్తాడు. అక్కల అనురాగం తమ్ముళ్ల ఆత్మీయత అమ్మ నానలో సగమై చెల్లెమ్మకు తోడు నీడై ఉండే అన్నాల పండుగ రాఖీ. అమ్మలో సగం నాన్నలో సగం కలిస్తే నిండైన అన్న. అమ్మలోని అప్యాయత నాన్నలోని బాధ్యత కలగలిసిన అనురాగానికి నిలువెత్తు ప్రతిరూపం అక్క అంతులేని ప్రేమకు చిరునామా అన్నాచెల్లెళ్ల అనుబంధం. అక్కా తమ్ముడు, అన్నా చెల్లెళ్ల అనుబంధానికి అందమైన నిర్వచనమే రక్షాబంధన్. అన్ని వేళలా, అన్నివిధాలా తనకు రక్షగా ఉండేందుకు అన్నకు చెల్లి ఇచ్చే కానుక రాఖీ. అన్నా చెల్లెళ్లు అక్కా తమ్ముళ్లు సంబురంగా జరుపుకునే తీయనైన వేడుక రాఖీ పౌర్ణమి. రాఖీ పేరు వినగానే అన్నా చెల్లెళ్ల అనురాగం అక్కా తమ్ముళ్ల ఆత్మీయత కళ్ల ముందు కనిపిస్తుంది. తోడబుట్టిన వారు కలకలం ఆనందంగా ఉండాలని కోరుతూ కట్టే బంధనమే రక్షా బంధనం. ఏటా శ్రావణ పౌర్ణమి రోజున జరుపుకునే రాఖీ పండుగ. సోదర ప్రేమకి ప్రతీక. సోదరుడి చేతికి రాఖీ కట్టి పది కాలాల పాటు చల్లగా ఉండాలని మనసారా కోరుకుంటారు తోబుట్టువులు. అన్నల ఆశీస్సులు తమకు శ్రీరామ రక్షలా ఉండాలని ప్రార్థిస్తూ జన్మ జన్మలకు ఇలాగే తమ రక్తసంబంధం కొనసాగాలని దేవుడిని వేడుకుంటారు ఆడబిడ్డలు. అన్నాచెల్లెళ్లు అక్కాతమ్ముళ్లంటే ఒకరి సుఖాన్ని, ఉజ్వల భవితవ్యాన్ని మరొకరు కాంక్షించే అందమైన బంధం. రాఖీ పండుగ వచ్చిందంటే చాలు ప్రతీ గడపలో ఎదురు చూపు ప్రతీ మనసులో మైమరుపు. అక్కా, చెల్లి వస్తుందన్న ఆనందంతో సోదరుల మనసు పులకరిస్తుంది. అన్నదమ్ములను చూస్తానన్న సంతోషంతో అక్క మనసు పరవశిస్తుంది. తియ్యని పిండివంటలు సోదరులకు పెట్టి అక్కా చెల్లెల్లు తమ ఆత్మీయతను అందిస్తే నిండు నూరేళ్లు చల్లగా ఉండాలంటూ అక్కా చెల్లెళ్లకు దీవెనలిస్తారు సోదరులు. అన్నా అన్న పిలుపులో ఎంత ఆనందముంటుందో.. అక్కా అన్న పలకరింపులో అంతటి అనురాగం ప్రతిధ్వనిస్తుంది. అనుభవించే కొద్ది అలరించే అనుభూతుల సమ్మేళనం అక్కతమ్ముళ్లు, అన్నా చెల్లెళ్ల అనుబంధం. ఈ బంధాలు ఎన్నడూ తరగనివి. ఎప్పటికీ మరువనివి. ఈ అనుబంధాలు ఎప్పుడూ ఉండేవే అయినా.. ప్రతీసారి కొత్తగానే ఉంటాయి. అలాంటి అక్క, తమ్ముడికి, అన్న చెల్లెళ్లలందరికీ మరోసారి రాఖీ పండుగ శుభాకాంక్షలు.

# కృష్ణాపురం గ్రామంలో బంజారా కన్నె పిల్లల కలల పండుగ తీజ్



టీ నర్సాపురం **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా టీ నర్సాపురం మండలం కృష్ణాపురం గ్రామంలో బంజారా బజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాలు ఘనంగా ప్రారంభించడం జరిగింది. జిల్లా నాయకులు భూక్యా నాగరాజు నాయక్ మాట్లాడుతూ ఆడపిల్లలు జీవితంలో సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ ఆత్మస్థైర్యంతో ఎదిగేందుకు బంజారాలు తీజ్ పండుగను చేస్తారని అన్నారు..తొమ్మిది రోజుల పాటు బంజారా ఆడపిల్లలు ధర్మ దీక్ష చేపట్టి తమ పూర్వీకుల త్యాగాలను స్మరించుకుంటూ ఆట, పాటలతో చాలా ఉత్సాహభరితంగా ఈ తీజ్ పండుగను చేసుకుంటారని అన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్ నాయక్ మాట్లాడుతూ పంటలు బాగా పండాలని, పశు సంపద బాగా పెరగాలని, గ్రామం సిరి సంపదలతో వెల్లివిరియాలని బంజారాలు తీజ్ పండుగను ప్రతి ఏడాది శ్రావణమాసంలో జరుపుకుంటారని అన్నారు. తీజ్ ఉత్సవ కమిటీ జిల్లా నాయకులు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఆడపిల్లలు వెదురు బుట్టల్లో గోధుమ విత్తనాలు చల్లడంతో తీజ్ ఉత్సవం మొదలై తొమ్మిదో రోజు గోధుమ మొలకల బుట్టలను ఊరంతా ఊరేగించి చెరువులో నిమ్మజనం చేయడంతో పండుగ పూర్తి అవుతుందని అన్నారు. తొమ్మిది రోజుల ఈ తీజ్ దీక్షను భూక్యా హిమజ, జరభల నాగమ్మ, లావుడియా భవాని, కనక మహా లక్ష్మి, దీపిక, నాగ భవాని, తనుజ, హర్షిత మొదలగు 10 మంది ఆడపిల్లలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భూక్యా బిగనాథం, ధరావత్ రవి, జరభల పూర్ణయ్య, భద్రయ్య, బంగారు బాబు, సత్తి బాబు, భద్రమ్మ, అరుణ, భాగ్య లక్ష్మి, కృష్ణలీల మొదలగువారు పాలుగొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ గారి జయంతి ఉత్సవాలు

## గీతా పారి శ్రామిక సంఘం ఆధ్వర్యంలోసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



అమరచింత **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** వనపర్తి జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలను వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం గీతా పారిశ్రామిక సహకార సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు పాత బస్టాండ్ వద్ద గీత పారిశ్రామిక సహకార సంఘం, అధ్యక్షులు అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులు కమలాకర్ గౌడ్,నరసింహులుగౌడ్, అంజన్ గౌడ్, చిన్నారాజు గౌడ్ సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని నరసింహులు గౌడ్ అన్నారు. తనకున్న కొద్దిపాటి సైన్యంతో,ఆయుధ సంపత్తితో గోల్కొండ కోట తో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి,బడుగు బలహీనర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కేశవులు గౌడ్, పురుషోత్తం గౌడ్, రామన్ గౌడ్, గోపాల్ గౌడ్,రాజేష్ గౌడ్, వినోద్ గౌడ్,వీరేష్ గౌడ్, పాల్గొన్నారు.

# హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జై భారత్ నగర్ లో చేపట్టాల్సిన సీసీ రోడ్డు పనులపై సమీక్షించిన కార్పొరేటర్..



శేరిలింగ ంపల్లి నియోజ కవర్గం, హైదర్ నగర్ డివిజన్ **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు గారు మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, రోడ్డును లెవెల్ చేసి వర్షపు నీరు నిలవకుండా ముందస్తు ప్రణాలికతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు చెప్పారు.ఈ కార్యక్రమంలో అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్లు మహదేవ్ కాలనీ వాసులు కుమార స్వామి, మహేష్, సురేష్, కృష్ణం రాజు, శివ రాం ప్రసాద్, వెంకటేశ్వర్లు, దుర్గా ప్రసాద్, సాంభశివరావు, నరేష్, రాఘవేంద్ర రావు, ఎం ఆర్ కె రాజు, శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు..

# సర్వాయి పాపన్న పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలి

-గోల్కొండ కోట పై సింహాసనం అధిష్టించిన బహుజన బిడ్డ సర్దార్ పాపన్న

-పెరుమండ్ల గంగయ్య గౌడ్,గౌడ సంఘం అధ్యక్షుడు



చొప్పదండి,**ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని, ఆయన సాధారణ కుటుంబంలో జన్మించి పశు వుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో భాగంగా అణచివేత,వివక్షకు వ్యతిరేకంగా పోరాటం సలిపిన మహాయోధుడని,ఎటువంటి అండదండలు లేకుండా బడుగు కులాలను ఏకం చేసి భూస్వాములు, మొగల్ లు శిస్తుల రూపంలో పన్నుల వసూల్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమంలో వారికి అండగా నిలిచి పోరాటం చేశారని చొప్పదండి పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు పెరుమండ్ల గంగయ్య గౌడ్ పేర్కొన్నారు.గౌడ జాతి ముద్దు బిడ్డ గోల్కొండ కోట పై సింహాసనం అధిష్టించిన బహుజన బిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవాలను చొప్పదండి పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు పెరుమండ్ల గంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌక్ వద్ద సర్దార్ పాపన్న గౌడ్ ఫొటో పూలమాల వేసి అనంతరం కేక్ కట్ చేసి మరియు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో గౌడ సంఘం నాయకులు బొడిగే నందయ్య బుర్ర మల్లేశం అరెల్లి చంద్ర శేఖర్ ముద్దం తిరుపతి బొడిగె హనుమంతు బోడిగే రవి ముద్దం మల్లేశం మునిగల చందు బూరుగు కుమారస్వామి కోటగిరి తిరుపతిపూదరి లక్ష్మయ్య మునిగాల సుధాకర్ పెరుమాండ్ల వెంకట రాములు చేపూరి శ్రీనివాస్ బైరాగౌని కిట్టు పొన్నం రాజేశం గుర్రం రమేష్ జాగిరి శ్రీనివాస్ బత్తిని నగేష్ తాళ్లపల్లి శ్రీనివాస్ మరియు యువజన సంఘం అధ్యక్షుడు బొడిగె గంగా రాజు బోడిగె శ్రీనివాస్ బొమ్మగని రంజిత్ మెడి రాకేష్ జగిరీ శ్రావణ్ బురుగు నరేష్ బోడిగె శ్రవణ్ బోడిగే చంద్ర శేఖర్ బోడిగే యుగంధర్ కోటగిరి ప్రశాంత్ బోడిగే చందు మరియు గౌడ నాయకులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం రద్దు

కరీంనగర్,**ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** నేడు కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి విషయాన్ని గమనించి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి ఎవరూ రావద్దని, వచ్చే సోమవారం ప్రజావాణి యాదవిధిగా కొనసాగుతుందని కలెక్టర్ ప్రకటన లో వెల్లడించారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాప అన్న గౌడ్ జయంతి వేడుకలు


## పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు



హనుమకొండ **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** కలెక్టర్ కార్యాలయం నందు బీసీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో బహుజన పోరాట యోధుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి సందర్భంగా పోరాట యోధుడి చిత్రపటానికి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యతో మరియు గౌడ సంఘం నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా నన్ను ఆహ్వానించడం అలాగే గౌడ కులస్తులతో నాకు ఉన్న అనుబంధం చాలా గొప్పది అలాగే జనగామ జిల్లా పేరును సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లా నామకరణం చేసేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మన కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు వారి రక్షణ కోసం కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేస్తానని అలాగే నా నియోజకవర్గంలో పలుచోట్ల నా సొంత నిధులతో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని పెట్టిచ్చేందుకు కృషి చేస్తానని తెలియ జేశారు అనంతరం సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను వ్యాసరచన నిర్వహించి పోటీల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో అధికారులు సర్దార్ పాపన్న గౌడ్ ట్రస్ట్ చైర్మన్ తాళ్లపల్లి రామస్వామి గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని యాదగిరి గౌడ్, గోప అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్, గట్టు రమేష్ గౌడ్, టిపిసిసి లీగల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కూనూరు రంజిత్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ మోటపోతుల రాజు గౌడ్, తాళ్ల పెల్లి రమేష్ గౌడ్, తో పాటు గౌడ సంఘ నాయకుడు తదితరులు పాల్గొన్నారు

# బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

## మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



హసన్ పర్తి మండలం **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** తెలంగాణ బహుజన వీరుడు, ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమాన్ని బాలసముద్రం పార్టీ ఆఫీసు కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతిని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అధికారికంగా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు.కుల,మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాడడం గొప్ప విషయమన్నారు. పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో రాజ్యాధికారం కోసం బహుజనులందరం పోరాడుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మేకల బాబురావు, నాయకులు రఘు, రామ్మూర్తి, వెంకన్న, మహేష్, సారంగపాణి, గౌడ సంఘం నాయకులు సదాంత్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, విద్యార్థి నాయకులు శరత్, వీరు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నారే గూడె గ్రామ నూతన వధూవరులను ఆశీర్వదించిన

## కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి పామే న భీమ్ భారత్..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** నవాబుపేట మండలపరిధిలోని గొల్లగూడ రైల్వే స్టేషన్ దగ్గర బి ఎన్ కే గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నారే గూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంగ్యడా పరమయ్య కుమారుడు బండయ్య వైష్ణవి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి నా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్చార్జి భీమ్ భారత్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, బి బ్లాక్ అధ్యక్షుడు పోలీస్ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీమండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, కొండల్ యాదవ్, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి గణపురంప్రసాద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిట్టెపు మల్లారెడ్డి, ఎల్లకొండ మాజీ సర్పంచి రావు గారి వెంకట్ రెడ్డి, వట్టిమీనపల్లి ప్రభాకర్ రెడ్డి, ఎక్ మామిడి మహమ్మద్ రఫీ , గొల్లగూడ శ్రీనివాస్ గౌడ్, ఆర్కతల వడ్డె రాములు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి శేఖర్, దళిత రత్న గ్రహీత అవార్డుశివరాజ్, సాక్షి జర్నలిస్ట్ శివకుమార్, యాదగిరి వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మన ఇసుక వాహనం ద్వారా ఇసుక సరఫరాకు చర్యలు....

-బుకింగ్ చేసిన 48 గంటల లోగా ఇసుక సరఫరా...

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.....



రామగుండం **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** మన ఇసుక వాహనం ద్వారా ఆగస్టు 19 నుంచి ఇసుక డెలివరీ పెద్దపల్లి, సుల్తానాబాద్ మండలాలలో ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నీరుకుల్ల, గట్టెపల్లి ఇసుక రీచ్ ల నుండి మన ఇసుక వాహనం విధానాన్ని ప్రారంభిస్తున్నామని, మన జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్ మండలాలలో ఇసుక సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఇసుక సరఫరా కోసం ఆన్ లైన్ వెబ్ సైట్ లో బుకింగ్ చేసుకోవాలని, ఇసుక బుక్ చేసిన 48 గంటల లోగా డెలివరీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. టన్ ఇసుక సరఫరా కోసం పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి 1900 రూపాయలు, పెద్దపల్లి మండలం సబితం గ్రామానికి 2100 రూపాయలు, పెద్దపల్లి మండలానికి 1750 రూపాయలు, సుల్తానాబాద్ మండలానికి 1100 రూపాయలకు సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. మన ఇసుక వాహనం వెబ్ సైట్ లో బుకింగ్ చేసుకున్న లబ్ధిదారులకు సోమవారం నుంచి ఇసుక డెలివరీ ప్రారంభిస్తామని తెలిపారు. మన ఇసుక వాహనం కాల్ సెంటర్ ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఏర్పాటు చేశామని, ఇసుక బుకింగ్ లో ఇబ్బందులు ఎదురైతే కాల్ సెంటర్ నెంబర్ 08728-223310, 08728-223318 ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని , ఇతర ముఖ్య సమాచారం కోసం ఇంచార్జి అధికారి కే.శ్రీనివాస్ 9515977538 నంబర్ నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# హార్టికల్చర్ కార్మికులకు15,500

-రూపాయలు చెల్లించాలి. నెలనెలా బ్యాంకు ద్వారా ఇవ్వాలి.

-సిఐటియు మున్సిపల్ యూనియన్ డిమాండ్. ఆగస్టు 23న ధర్నా.



హసన్ పర్తి మండలం **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** హనుమకొండ : గ్రేటర్ వరంగల్ హనుమకొండ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న హనుమకొండ జిల్లాకు చెందిన కాజీపేట హనుమకొండ హసన్పర్తి మండలాలలోని నర్సరీలు, డివైడర్లు, వివిధ పార్కులలోపని చేస్తున్న హార్టికల్చర్ కార్మికులకు కరీంనగర్ కార్పొరేషన్ లో హరితహారం కార్మికులకు ఇస్తున్నట్లుగా15500/రూ.లు వేతనాలు చెల్లించాలని సిఐటియు మునిసిపల్ యూనియన్ హనుమకొండ జిల్లా కార్యదర్శి టి ఉప్పలయ్య డిమాండ్ చేశారు.ఈరోజు ఆగస్టు 18న హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో హరితహారం కార్మికుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ యొక్కసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన.ఉప్పలయ్య హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద నగరంగా ఉన్న వరంగల్ హనుమకొండ కార్పొరేషన్ లో పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టుగా వివిధ విభాగాలలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు, హార్టికల్చర్ కార్మికులకు అతి తక్కువ వేతనాలు వారి ముఖాన కొట్టి, ఎట్టి చాకిరి చేస్తున్నారని టి ఉప్పలయ్య విమర్శించారు.హరితహారం కార్మికులకు కేవలం 11500 /రూ మాత్రమే ఇస్తున్నారు, అవి కూడా కొద్దిమందికి బ్యాంకు ద్వారా, ఎక్కువమందికి డ్వాక్రా గ్రూపు ల ద్వారా, 500 కట్ చేసుకొని ఇవ్వడం జరుగుతుందని, వారికి కూడా బ్యాంకు ద్వారానే వేతనాలు ఇవ్వాలని, హార్టికల్చర్ కార్మికులందరికీ నెంబర్లు ఇవ్వాలని, అందరినీ అవుట్సోర్సింగ్ కార్మికులుగా గుర్తించాలని టి ఉప్పలయ్య డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 23న మున్సిపల్ కార్పొరేషన్ ముందు ధర్నా నిర్వహించడంజరుగుతుందని,

### సంబంధిత అధికారులు ఇట్టి

విషయంపై యూనియన్ నాయకులతో చర్చించాలని, లేనట్లయితేధర్నాకొనసాగుతుందని,అవసరమైతే భవిష్యత్తులో సమ్మెల వరకు వెళ్లవలసి వస్తుందని అన్నారు. అనంతరం హార్టికల్చర్ కార్మికుల హనుమకొండ జిల్లా యూనియన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా సునీత, కార్యదర్శిగా రంజిత్, సులోచన కోశాధికారిగా,రాజ్ కుమార్, గౌరవాధ్యక్షులుగా. ప్పలయ్య, ఉపాధ్యక్షులుగా బండారి రాజు, ఎం ఉపేందర్, జి లక్ష్మి, బి మమత.సహాయ కార్యదర్శులుగా ఏలియా,కే విజయలక్ష్మి, డి అశ్విని, బి బిక్షపతి, దండు దయాకర్లు ఎన్నిక కాగా, మరో 9 మంది కార్యవర్గ సభ్యులు మొత్తం 23 మందితో హార్టికల్చర్ హన్మకొండ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

# నకిలీ రిపోర్టర్ పై కేసు నమోదు,14 రోజులు రిమాండ్.




వికారాబాద్ జిల్లా **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** మంచిర్యాల జిల్లా జన్నారం జన్నారంలో, స్కూల్ ప్రిన్సిపాల్ ను డబ్బులు డిమాండ్ చేసిన నకిలీ స్టాఫ్ రిపోర్టర్ను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రజాతంత్ర దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ని అంటూ... మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని జయరాణి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ హెడ్మాస్టర్ శ్రీరాముల మధుసూదన్ కు ఈనెల 11న ఫోన్ చేసిన రత్నం తిరుపతి రూ.5వేల డబ్బులు డిమాండ్ చేశాడు. కాగా, మధుసూదన్ ఫిర్యాదు మేరకు జన్నారం ఎస్సై గుండేటి రాజవర్ధన్... నకిలి విలేకరి రత్నం తిరుపతిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. అతడిని లక్షెటిపేట కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించి అక్కడి సబ్ జైలుకు తరలించారు...

# చిన్నంపేట గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 79 వ వర్ధంతి కార్యక్రమం



చాట్రాయి, **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 79 వ వర్ధంతి కార్యక్రమాన్ని, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం,మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం చాట్రాయి మండల కార్యదర్శి కొమ్ము ఆనందం మాట్లాడుతూ భారత దేశ స్వేచ్ఛ స్వతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసి, తన ప్రాణాన్ని పణంగా పెట్టినటువంటి ధీరుడు, మహా యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా మనం లో ప్రతి ఒక్కరు పయనించటమే ఆయనకు నిజమైన నివాళి అని యువకులకు మహిళలకు పిలుపునిచ్చారు. ఆయన ఆశించిన స్వతంత్ర ఫలాల కోసం స్వేచ్ఛ సమానత్వం కోసం పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కలకత్తాలో ట్రైన్ డాక్టర్ మౌమీతా పై అత్యాచారం చేసి హత్య చేసినటువంటి దుండగులను వెంటనే అరెస్టు చేసి. వారికి ఉరిశిక్ష వేయాలని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం చాట్రాయి మండల కార్యదర్శి కొమ్ము.ఆనందం,కే.మహేష్ ఎం.వెంకటేశ్వరరావు, ఎం.నాగమణి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు.



చింతలపూడి , **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా చింతలపూడి జడ్పీ హైస్కూల్ బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు గా పనిచేస్తున్న వీరాబత్తిన సంపత్ కుమార్ పై సస్పెన్షన్ వేటు, సంపత్ కుమార్ స్వగ్రామం సీతానగరం గ్రామం, చింతలపూడి మండలం 8,9 తరగతి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు ఫిర్యాదు చేసిన విద్యార్థులు విద్యార్థుల ఫిర్యాదుతో విచారణకు ఆదేశించిన డీఈవో. విచారణలో విద్యార్థులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా సంపత్ కుమార్ ను సస్పెండ్ చేసిన డీఈవో అబ్రహం

# పేకాట స్థావరం పై పోలీసులు రైడ్,, ముగ్గురు వ్యక్తులు అరెస్ట్...



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట గ్రామంలోని శెట్టిబలిజ కాలనీ శివారున పంట పొలాలలో రహస్యంగా ఆడుతున్న పేకాట శిబిరంపై ఆదివారం జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ముగ్గురు పేకాట రాయులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి ? 5వేల 200 రూపాయల నగదును, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు. వీరిని రేపు ఉదయం కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. జగ్గంపేట మండల పరిధిలో పేకాట, కోడిపందాలు వంటి జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు..

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



వేటపాలెం, **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** వేటపాలెం మండలం చెల్లారెడ్డి పాలెం పంచాయితీ చింతల వాగు సమీపంలో అర్ధరాత్రి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని అంజన విశ్వసనీయ సమాచారం మేరకు వేటపాలెం ఎస్సై దాడి నిర్వహించి ఇసుకతో ట్రాక్టర్ ను పట్టుకోవడం జరిగింది. చల్లారెడ్డిపాలెం పులి వాసు కు చెందిన ట్రాక్టర్ లో గొర్ల సురేష్ అనే ట్రాక్టర్ డ్రైవర్ సుమారు 4000/- విలువ చేసే నాలుగు టన్నుల ఇసుకను అక్రమంగా తరలిస్తునట్లు ఎస్సై తెలిపారు. ముద్దాయిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు.

# సంపూర్ణంగా మొక్కలు చెల్లించుకున్న ఎమ్మెల్యేజ్యోతుల నెహ్రూ కోడలు లక్ష్మీదేవి, మనువడు అనీష్ నెహ్రూ

## 14 రోజులపాటు నాలుగు మండలాల్లో సుమారు370 అమ్మవారి ఆలయాల్లో మొక్కులు చెల్లించారు.



కాకినాడ జిల్లా, కిర్లంపూడి,**ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ విజయం కోసం వారి కోడలు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి జ్యోతుల లక్ష్మీదేవి. జ్యోతుల నెహ్రూ మనవడు జ్యోతులనవీన్ లక్ష్మీదేవి దంపతుల తనయుడు నవ యువ నేత జ్యోతుల అనీష్ నెహ్రూ జగ్గంపేట నియోజకవర్గంలోని అన్ని అమ్మవారి ఆలయాలకు మొక్కుకున్నారు. ఎమ్మెల్యే నెహ్రూ అఖండ విజయం సాధించడంతో లక్ష్మీదేవి 14 రోజులపాటు గోకవరం, గండేపల్లి, జగ్గంపేట, కిర్లంపూడి మండలాల్లోని సుమారు 370 అమ్మవారి ఆలయాల్లో అమ్మవారికి సారే చీర బహుకరించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ. సందర్భంగా లక్ష్మీదేవి, అనీష్ నెహ్రూ మాట్లాడుతూ మనందరి అభిమాన నాయకుడు జ్యోతుల నెహ్రూ అఖండ విజయం సాధించడంతో నియోజకవర్గంలోని అన్ని అమ్మవారి ఆలయాల్లోనూ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నామని అందులో భాగంగా 14 రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమం ఆదివారం రోజు కిర్లంపూడి మండలం తో పూర్తయిందని మొత్తం గోకవరం, గండేపల్లి, గోకవరం, కిర్లంపూడి మండలల్లోని ప్రతి గ్రామంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని 370 అమ్మవారి ఆలయాల్లో మొక్కులు చెల్లించుకున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కలకత్తా, ఉత్తరాఖండ్ కోయంబత్తూరులో డాక్టర్ నర్సులపై అత్యాచారాలు చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి..!!

## వికారాబాద్ కేంద్రంలో ని అంబేత్కర్ విగ్రహం ముందు సిఐటియు, గిరిజన సంఘం కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ ఆధ్వర్యంలో నిరసన..!!




వికారాబాద్ జిల్లా **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** కలకత్తా ఉత్తరకాండ కోయంబత్తూరులో డాక్టర్ నర్సులపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదివారం వికారాబాద్ పట్టణం ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహం ముందు వివిధ ప్రజా సంఘాలను నాయకులు డిమాండ్ చేశారు కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ మాట్లాడుతూ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో కోయంబత్తూరులో ఉత్తరాఖండ్ లో వైద్య విద్యార్థినిల హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ కలకత్తా ఘటన మరొక మందే ఉత్తరఖండ్లో కోయంబత్తూరులో స్టాఫ్ నర్సపై పై అత్యాచారాలు చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని రాష్ట్రా ప్రభుత్వాలు చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిరసన తెలియజేయడం జరుగుతోంది ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న ప్రభుత్వం చట్టాలను కఠినంగా అమలు చేయడంలో విఫలం చెందింది అందుకే దేశంలో రోజుకు యూనివర్సిటీలో రోజుకు గల్లీలో మహిళలపై దాడులు హత్యలు అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. చట్టాల విషయంలో కేంద్ర ప్రభుత్వం,కోర్టులు కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు జిల్లా అధ్యక్షులు ఆర్మహిపాల్,కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ ఉప్పలి మల్కయ్య ,ఐద్వా మహిళా సంఘం నాయకురాలు,అనసూయ, రేణుక,గిరిజన సంఘ నాయకులు శ్రీనివాస్ ,సుదర్శన్ శ్రీను, హరి కృష్ణ,జోగు లలయ్య,భీమయ్య,బొజయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సతీష్, రాములు రాజు , నాయక్ రాజేష్, తల్వార్, తదితరులు పాల్గొన్నారు,

# పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమావేశం



రేపల్లె **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** మండలంలోని చాట్ర గడ్డ శ్రీ సనాతన వేదాంత నిష్టాశ్రమ ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ స స్మావేశం ఆదివారం నిర్వహించారు. తాము పదవ తరగతి చదువుకొని 25 సంవత్సరాలు అయిందని, దీనిని పురస్కరించుకొని ఆత్మీయ సమావేశం నిర్వహించుకోవడం ఆనందదాయకంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు నాలుగు సార్లు ఆత్మీయ సమావేశం నిర్వహించుకున్నామని అన్నారు. తమకు చిన్ననాడు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించి ఆశీస్సులు పొందారు. 25 సంవత్సరాల క్రితం చదువుకున్న విద్యార్థులు సుమారు 77 మంది కలుసుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. కుశల ప్రశ్నలు వేసుకొని క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు...

# దళితుల హక్కుల కోసం, అభివృద్ధి కోసం సిపిఐ - ఏఐటియుసి అనేక పోరాటాలు చేసింది....

## -వ్యక్తిగత, కుటుంబ సమస్యలను యూనియన్ కు అపాదించవద్దు.


## -ఏఐటియుసి నాయకులు...




రామగుండం **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** దేశ వ్యాప్తంగా దళితుల హక్కుల, వారి అభివృద్ధి కోసం సిపిఐ-ఏఐటియుసి లు అనేక పోరాటాలు చేసి సాధించడం జరిగిందని, ఇప్పటికీ దళిత హక్కుల పోరాట సమితి పేరుతో రాష్ట్రంలో దళితులకు చెందిన సమస్యల పై అనేక ఉద్యమాలు, పోరాటాలు చేయడం జరుగుతుందని, దళితులకు ఏఐటియుసి ద్రోహం చేస్తుందని, మహిళా కార్మికురాలు స్వప్న సంఘటన ను బూచిగ చూపెడుతూ సింగరేణి లో ఎంతో చరిత్ర కలిగిన ఏఐటియుసి యూనియన్ ప్రతిష్ట ను దిగజార్చే విధంగా, నాయకులను కించపరిచే విధంగా పరువు కు భంగం కలిగించే విధంగా సోషల్ మీడియాలో, కొన్ని పత్రికల్లో , యూట్యూబ్ న్యూస్ చానల్స్ లో కొన్ని సంఘాలు, కొంతమంది అసత్య ఆరోపణలు చేస్తూ పోటోలు, వీడియోలు క్రియెట్ చేస్తూ ప్రచారం జరుగుతోందని, దీనిని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి తీవ్రంగా ఖండిస్తుందని, ఇట్టి దుష్ప్రచారాలు చేయడం మానుకోవాలని, లేకుంటే చట్ట పరంగా ఎదుర్కుంటామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ. గత కొద్ది రోజుల క్రితం బస్టాండ్ కాలనీ లో జరిగిన సంఘటన జరగడం దురదృష్టకరమని, అది వ్యక్తుల మధ్య రెండు కుటుంబాల మధ్య సమస్య అని, ఇది ఏఐటియుసి యూనియన్ ,నాయకుల కు సంబంధం లేని విషయమని వారు పేర్కొన్నారు. దీని పై కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై, ఏఐటియుసి నాయకుల పై సోషల్ మీడియా లో దుష్ప్రచారం చేస్తూ, పబ్బం గడుపుకోవడానికేనని వారు ఆరోపించారు. మహిళా కార్మికురాలు జనగామ స్వప్న పై ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ దాడి చేసి దళిత మహిళ ను అవమాన పరిచాడని పేర్కొనడం, వాస్తవాలు తెలుసుకోకుండా అసత్య ఆరోపణలు చేయడం సరైంది కాదని వారు పేర్కొన్నారు. ఏఐటియుసి యూనియన్, నాయకులు దళిత ద్రోహి అని దుష్ప్రచారం చేయడం సరైంది కాదని, ఏఐటియుసి లో ఎక్కువ శాతం దళితులే నాయకులు గా, కార్యకర్తలుగా కొనసాగుతున్నారని వారు పేర్కొన్నారు. జనగామ స్వప్న మా యూనియన్ మాజీ పిట్ సెక్రటరీ అమరజీవి కామ్రేడ్ రొంటాల కొమురయ్య కూతురు అని, ఆమె ను ఏఐటియుసి నాయకులు గాని, కార్యకర్తలు గాని ఎలాంటి ఇబ్బందులు పెట్ట లేదని వారు పేర్కొన్నారు. సింగరేణి లో ఎక్కువ శాతం మంది దళిత బహుజన సామాజిక వర్గానికి చెందిన వారు విధులు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలకు ఏఐటియుసి అండగా ఉంటుందని, కార్మిక వర్గం అంతా ఒక్కటేనని వారు పేర్కొన్నారు. ఇది కులానికి, దళిత వర్గానికి చెందిన సమస్య కాదని, ఇది వ్యక్తి గత, రెండు కుటుంబాల కు చెందిన సమస్య అని దీని పరిష్కారం కోసం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి పెద్ద మనిషి తరహాలో వ్యవహరించడం జరిగిందని, ఇది ఏఐటియుసి యూనియన్ కు సంబంధించిన విషయం కాదని వారు పేర్కొన్నారు. ఇట్టి సంఘటన విషయం లో ఇరు వర్గాలు పోలీసు స్టేషన్ మెట్లెక్కి ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడం జరిగిందని, ఇరువురు వాటిని విత్ డ్రా చేసుకొని, సమస్యా పరిష్కారం కోసం కృషి చేయాలని వారు సూచించారు. ఏదైనా మా నాయకులు పొరపాటు చేస్తే కమీటీలో చర్చించుకుని తప్పు అని తేలితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. చరిత్ర కలిగిన ఏఐటియుసి యూనియన్ పై నాయకుల పై వాస్తవాలు తెలుసుకోకుండా చేస్తున్న దుష్ప్రచారాలు మానుకోవాలని, లేకుంటే చట్ట పరిధిలో పోరాటం చేస్తామని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్, నాయకులు రంగు శ్రీనివాస్, ఎ.సురేష్, ఎం.ఎ.గౌస్, మద్దెల దినెష్, పెర్క మహెందర్, కె.శ్రీనివాస రావు, చెప్యాల భాస్కర్, ఆకునూరి శంకరయ్య, మానాల శ్రీనివాస్, పర్లపెల్లి రామస్వామి, కారంపూడి వెంకన్న, తాని రాజబాబు, ఉప్పులేటి తిరుపతి, కలవేణి రాజేష్, ఏ.రాజ్, గొడిశల నరేశ్, పొన్నం రంజిత్, బుర్ర భాస్కర్, పడాల కనకరాజు, మడ్డి కిరణ్, ఎం.దేవేందర్ రెడ్డి, పెరుమాండ్ల రమేష్ గౌడ్, జనగామ జగదీశ్వర్, వొల్లాల మల్లయ్య, వొన్నాల లక్ష్మి నారాయణ, బి.సంతోష్, పి.భాస్కర్, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్పల్లి మాజీజడ్పిటిసి గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యుల

## నూతనవధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** చేవెళ్ల నియోజకవర్గం లోని శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని మాజీ జెడ్పిటిసి గోపాల్ రెడ్డి కుమారుని వివాహానికి హాజరైన తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భారత్, నవాబుపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిట్టెపు మల్లారెడ్డి, శంకర్పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

# తెలంగాణ మహిళా మిత్ర ఆధ్వర్యంలో వృక్షాబంధన్ వేడుకలు....



రామగుండం **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** స్థానిక ఎన్టీపీసీ, అన్నపూర్ణ కాలనీలో తెలంగాణ మహిళా మిత్ర స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ గంగపుత్ర ఆధ్వర్యంలో..." వృక్షాబంధన్" వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ మహిళా మిత్ర సభ్యురాల్లు వృక్షానికి రక్షా బంధన్ కట్టారు.అనంతరం మాట్లాడుతూ. " వృక్షాలు మానవ మనుగడకు రక్షణగా అనాదిగా నిలుస్తున్నాయని, వృక్షాలను మనందరం కాపాడితే అవి మనుషులకు, పర్యావరణానికి, జీవకోటి అంతటికి రక్షణగా ఉంటాయని, మనందరం చెట్లను, వృక్షాలను రక్షించుకోవాలని, అందుకోసమే వృక్షాలకు రక్షబంధనం కట్టి "వృక్షాబంధన్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని" అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా మిత్ర అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ గంగపుత్ర, మేడగోని స్వప్న గౌడ్, శ్యామల, జక్కెన శ్రీలత, గోలివాడ సరిత గంగపుత్ర, నసీమా, అక్తర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

## -బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి దక్షిణాది తొలి బహుజన వీరుడు

## -శివాజీ సమాకాలీకుడు పాపన్న




జూలపల్లి, **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి దక్షిణాది తొలి బహుజన వీరుడు అయినా శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి కార్యకరమాన్ని పెద్దాపూర్ గౌడ సంఘం నాయకులు పాపన్న విగ్రహానికి పూల దండాలు వేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా గౌడ సంగం నాయకులు బుర్ర శంకర్, గుండు నరేష్, తీగల అశోక్ గౌడ్ లు మాట్లాడుతూ శివాజీ సమాకాలీకుడు అయినా పాపన్న జయంతిని ఈ మధ్యనే ప్రభుత్వం అధికారిగా నిర్వహించడం మొదలు పెట్టడం జరిగింది... ఇలా నిర్వహిస్తున్నపటి కీ కూడా ఇప్పటికి గ్రామ పంచాయితీ, మండల పరిషత్తు కార్యాలయాల్లో అధికారులు నిర్వహించడం లేదు అని ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారికంగా నిర్వహించే విదంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది... గ్రామ పంచాయితీ, మండల పరిషత్తు కార్యాలయాల్లో ఆధికారికంగా ఈ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఉంటే ఈ విదంగా మేము చెట్ల కింద కార్యక్రమాలు చేసే దుస్థితి వచ్చేది కాదు అని వాపోయారు...ఈ కార్యక్రమంలో గున్నాల రాజు, గుండు రాజమౌళి, పనుగట్ల చంద్రయ్య, గుండు సతీష్, మరియు పల్లె రవి తదితరులు పాల్గొన్నారు....

# వివాహితపై సామూహిక అత్యాచారం.

## భర్తతో కలిసి మద్యం తాగి.. అతడిని కొట్టి అఘాయిత్యం..??



ఏలూరు, **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** భర్తతో కలిసి మద్యం తాగిన కొందరు యువకులు.. తర్వాత అతన్ని కొట్టి భార్యపై సామూహిక అత్యాచారం చేశారు. ఏలూరులో అర్ధరాత్రి దాటాక ఈ ఘటన చోటుచేసుకుంది. మూడు పోలీసుస్టేషన్లకు కూతవేటు దూరంలో ఈ దారుణం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. పెదవేగి మండలం విజయరాయికి చెందిన వ్యక్తి, అతని రెండోభార్య ఏలూరు వన్టౌన్ రామకోటి ప్రాంతంలో ఉంటున్నారు. 15రోజుల క్రితం నగరానికొచ్చిన వీరు పగలు హోటల్లో పనిచేస్తుంటారు. రాత్రిళ్లు రామకోటిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించే స్టేజీ అరుగులపై విశ్రమిస్తారు. అద్దె ఇల్లు దొరి కితే వెళదామని అనుకుంటున్నారు. నగరానికి చెందిన ముగ్గురు యువకులు వారికి పరిచయమయ్యారు. వారు చిన్న చిన్న పనులు చేసుకుంటూ జులాయిగా తిరుగుతుంటారు. శుక్రవారం అర్ధరాత్రి ముగ్గురు యువకులు, విజయరాయి వ్యక్తి కలిసి మద్యం తాగారు. ఆ పక్కనే అతని భార్య నిద్రిస్తోంది. మద్యం మత్తు ఎక్కాక . ముగ్గురు యువకులు అతనిపై దాడి చేశారు. అనంతరం పక్కనే నిద్రిస్తున్న అతని భార్యను కొద్ది దూరం లాక్కెళ్లి అత్యాచారం చేశారు. అనంతరం ఆమె ముఖంపై దాడి చేశారు. ఈ అఘాయిత్యాన్ని అడ్డుకోలేని భర్త కేకలు వేస్తూ పక్కనే ఉన్న రోడ్డుపైకి వచ్చి అటుగా వెళ్తున్న యువకుడికి విషయం చెప్పి రక్షించాలని కోరాడు. ఆ యువకుడు స్పందించి ఘటనా స్థలానికి వస్తుండగా నిందితులు ముగ్గురూ పరారయ్యారు.

### 100కు కాల్ చేసినా స్పందించలేదు

డయల్ 100కు కాల్ చేసినా సరిగా స్పందించలేదని అక్కడికొచ్చిన యువకుడు చెబుతున్నారు. 100 కు కాల్ చేసి చెప్పగాకమిషనర్ చూస్తాం.. ఎక్కడ అంటూ ముభావంగా మాట్లాడారని, సరిగా స్పందించలేదన్నారు. తర్వాత సమీపంలోని వన్టౌన్ పోలీసు స్టేషన్కు వెళ్లి విషయం చెప్పగా పది నిమిషాల్లో పోలీసులు ఘటనా స్థలానికి వచ్చినట్లు చెప్పారు. నిందితుల అరెస్టు14 రోజుల రిమాండ్ అత్యాచారం ఘటనలో నిందితులు ముగ్గురినీ ఏలూరు వన్టౌన్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. చెంచుల కాలనీకి చెందిన నూతిపల్లి పవన్, లంబాడీపేటకు చెందిన నారపాటి నాగేంద్ర, మరడాని రంగారావు కాలనీకి చెందిన గడ్డి విజయ్కుమార్ అలి యాస్ నానిలను వన్టౌన్ ఎస్సై లక్ష్మణ్బాబు, సిబ్బంది అరెస్టు చేశారు. వారిని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు.

# ప్రభుత్వ వైద్యరాలపై జరిగిన అత్యాచార ఘటనకు నిరసనగా లక్ష్మీపురం గ్రామంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ .




ఎటపాక **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** అల్లూరి సీతారామరాజు జిల్లాఎటపాక మండలంలక్ష్మీపురం ఎటపాక: కోల్కతా ప్రభుత్వ ఆసుపత్రిలో యువ వైద్యురాలపై జరిగిన అత్యాచారం హత్య ఘటన నిరసనగా లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి లక్ష్మీపురం సెంటర్ వరకు నిరసనగా గ్రామ ప్రజలు యువకులు , యువతులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్ నర్సులు , ఏఎన్ఎం లు ఆశ వర్కర్లు కొవ్వొతులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రంబాల నాగేశ్వరావు, కణితి మధు మాట్లాడుతూ కోల్కతాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో యువ వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటన యావత్ దేశాన్ని కుదిపేసింది. భారతదేశం అంతటా మహిళలు వీధుల్లోకి వచ్చారు మరియు వైద్యులు సమ్మెకు దిగారు. ఘోరమైన నేరం ప్రజలను కలవరపెట్టడమే కాకుండా, ప్రజలలో ఆగ్రహాన్ని రేకెత్తించింది. ప్రజలు డాక్టర్పై జరిగిన క్రూరత్వానికి సంబంధించిన వివరాలను పంచుకోవడంతో, అనేక తప్పుడు సమాచారం ఆన్లైన్ స్పేస్కు దారితీసింది అని నినాదించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు కట్ట.వెంకటరమణ,కణితి మధు, మొల.సతీష్, పనితి.ప్రదీప్ , బుద్దుల,నాగేష్ , గల్ల.శివ , బద్దెపూడి .జాన్ భూక్యా మురళీ,బద్దెపూడి.నాగమణి, మరియు లక్ష్మీపురం పంచాయతీ యువకులు . యువతులు ,వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## లక్ష్మీపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ గా ఉయిక.ఇస్సాక్ ఎన్నిక.



ఎటపాక **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** లక్ష్మీపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత విద్యా కమిటీ చైర్మన్ ఎన్నిక శనివారం నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ గా ఉయిక.ఇస్సాక్ ఎన్నుకోవడం జరిగింది.వైస్ చైర్మన్ గా వెట్టి.ఇరామమ్మ ఎన్నుకోవడం జరిగింది.ఈసందర్భంగా చైర్మన్ ఉయిక.ఇస్సాక్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్య కమిటీ చైర్మన్ గా తనను ఎన్నుకున్న వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రియాజ్ అహ్మద్ చేసిన ఆరోపణ నిరూపించాలని, సవాలుచేస్తూ రోడ్డుపై కూర్చున్న ఎల్లా గౌడ్....



రామగుండం **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** రియాజ్ అహ్మద్ తనపై చేసిన ఆరోపణలు నిరూపితం చేయడానికి రావాలంటూ బస్టాండ్ కాలనీ రోడ్డుపై ఆదివారం ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లా గౌడ్ సవాల్ కు కూర్చున్నారు.ఈ మేరకు ఏఐటీయుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ మాట్లాడుతూ. రియాజ్ అహ్మద్ తనపై చేసిన ఆరోపణలు దమ్ముంటే నిరూపితం చేయడానికి రావాలని, ఆదివారం ఉదయం 10 గంటల వరకు సమయం ఇవ్వగా పదిన్నర వరకు తమ యూనియన్ నాయకులతో కలిసి బస్టాండ్ కాలనీ రోడ్డుపై వేచి చూసిన ఎల్లా గౌడ్ పదిన్నరకు రియాజ్ అహ్మద్ కు ఫోన్ చేయగా మొదట లిఫ్ట్ చేసిన రియాజ్ అన్నా నేను మడ్డి ఎల్లా గౌడ్ ను మాట్లాడుతున్న సవాల్ కు రావడం లేదని అడగడంతో కాల్ ను కట్ చేసారు.మళ్లీ ప్రయత్నించగా లిఫ్ట్ చేయకుండా కట్ చేసారు.ఈ సందర్భంగా ఎల్లాగౌడ్ మాట్లాడుతూ, రియాజ్ అన్నా ఇలాంటి చేతకాని ఆరోపణలు ఇకపై చేయొద్దని,దమ్మున్న మొగోడివి అయితే తన సవాల్ ను స్వీకరించి తాను చేసిన అవి నీతి ఏమిటో నిరూపించాలని డిమాండ్ చేసారు. తాను రెండు క్వాటర్లను ఆక్రమించానని, అవినీతి చేసానని, స్వప్న విషయంలో నిజాలు తెలుసుకోకుండా నోరుంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం పద్దతి కాదని హితవు పలికారు.ఒక కుటుంబ విషయాన్ని పట్టుకొని అందులో నిజాలు తెలుసుకోకుండా మాట్లాడడం సరైంది కాదన్నారు. తనపై కక్ష ఉంటె తీర్చుకోండి కానీ కుటుంబాలను బజారుకు ఈడ్చడం ఏమిటన్న అని ప్రశ్నించారు.తనపై చేసిన ఆరోపణలను నిరూపితం చేయాలనీ రియాజ్ సవాల్ ను స్వీకరించడానికి తాను సిద్ధమని, ఎక్కడికి రమ్మన్నా రావడానికి సిద్ధమన్నారు. తన సవాల్ ను స్వీకరించడానికి రియాజ్ వచ్చేంత వరకు వదిలే ప్రసక్తేలేదన్నారు.ఈ సవాల్ కార్యక్రమంలో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, ఉపాధ్యక్షులు సంకె అశోక్, అర్జీ వన్ సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, నాయకులు ఎ.సురేష్,ఎం.ఎ.గౌస్, మద్దెలదినేష్, పెర్క మహెందర్, కె.శ్రీనివాస రావు, మానాల శ్రీనివాస్,పర్లపెల్లి రామస్వామి,కారంపూడి వెంకన్న, తాని రాజబాబు, ఉప్పులేటి తిరుపతి, కలవేణి రాజేష్,ఏ.రాజ్, గొడిశల నరేశ్, పొన్నం రంజిత్, బుర్ర భాస్కర్,పడాల కనకరాజు, ఎం.దేవేందర్.రెడ్డి, పెరుమాండ్ల రమేష్ గౌడ్, జనగామ జగదీశ్వర్,వొల్లాల మల్లయ్య, వొన్నాల లక్ష్మినారాయణ, బి.సంతోష్, పి.భాస్కర్, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారిస్ రక్షాబంధన్ కార్యక్రమంలో పాల్గొన్న

-తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్..!!

-వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!





వికారాబాద్ జిల్లా **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** వికారాబాద్ పట్టణంలోని ఓంశాంతి భవన్ లో ఈరోజు బ్రహ్మకుమారిస్ మధు అక్కయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రక్షాబంధన్ కార్యక్రమానికి తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ తో కలిసి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధు అక్కయ్య స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి రక్షాబంధన్ కట్టి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ గోపాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, నాయకులు, బ్రహ్మకుమారిస్ అన్నయ్యలు, అక్కయ్యలు పాల్గొన్నారు.

## వర్షంలో సైతం ట్రెక్కింగ్ చేసిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** కర్ణాటక రాష్ట్రం కుంచారం సమీపంలోని ఎత్తిపోతల జలపాతం ప్రాంతంలో, భారత ప్రభుత్వ విప్, చేవెళ్ల పార్లమెంటు సభ్యులు గౌరవ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో ట్రెక్కింగ్ లో పాల్గొన్న, బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాండూర్ రమేష్, వికారాబాద్ నియోజకవర్గ బీజేపీ పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు. ఈ కార్యక్రమంలో బంట్వారం మండలం బీజేపీ పార్టీ అధ్యక్షులు మహేష్, మాజీ ఎంపీటీసీలు శ్రీకాంత్ రెడ్డి, శరణరెడ్డి, మాజీ సర్పంచ్ పరమేష్, నాయకులు లక్ష్మణ్, మల్లేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోదండ రామాలయ వార్షికోత్సవం.



మొగల్తూరు,**ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** మొగల్తూరు కోట వద్ద వేంచేసియున్న కోదండ రామాలయం 6వ వార్షికోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వామివారిని తులసిమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వ హించారు. మద్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న సమారాధనలో సుమారు వెయ్యి మంది భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జంప శివరావు, బొల్లా చంటి, సూదా బత్తుల సూరిబాబు, మాదిరెడ్డి బాలాజీ, ఎల్లమిల్లి వెంకటేశ్వరరావు రావుల నాని తదితరులు

# అమాయక రైతుల దృష్టి మళ్లించి దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా నేరస్థుని అరెస్టు..!!

### జిల్లా ఎస్పీ శ్రీ కే.నారాయణ రెడ్డి, ఐపీఎస్..!!





వికారాబాద్ జిల్లా **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** వికారాబాద్ జిల్లా పరిధిలోని కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ లో తేది 11.09.2023 రోజున మరియు బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో 12.08.2024 రోజున దృష్టి మళ్లించి దొంగతనాలకు పాల్పడినారు అనే ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి, టెక్నికల్ ఆధారాలు మరియు సిసిటివి లను పరిశీలించగా ఇట్టి కేసులను పాల్పడించి అడవిమీద నర్సింహులు నాగరం గ్రామం, కోడంగల్ మండలం అని తెలిసింది. ఇట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగ ఇట్టి వ్యక్తి కరణ్ కోట్ పోలీస్ స్టేషన్, బషీరాబాద్ తో పాటుగా నారాయనపేట్ జిల్లా కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా ఒక నేరం చేసినట్లు ఒప్పుకోవడం జరిగింది. నేరం చేయు విధానం: అమాయక ప్రజలు, రైతులు, సంతలలో వ్యాపారాని కొరకు వచ్చిన రైతులే లక్ష్యంగా మందు త్రాగించి , దృష్టి మళ్లించి నేరస్థుడు నేరాలను చేయడం జరుగుతుంది. 11.09.2023 రోజున పిర్యాదుదారుడి మామ హనుమప్ప వయస్సు : 65 సం"రాలు, ముత్తుట్ ఫైనాన్స్ నుండి తన కుదవపెట్టిన 2 తులాల బంగారం నాను ను తీసుకొని తన స్వంత గ్రామానికి వెళ్తుండగా మార్గ మధ్యలో నిందితుడు గౌతాపూర్ చౌరస్తా వద్ద భాదితున్ని తనని తానుగానే పరిచయం చేసుకొని నేనుకూడా చిట్టి ఘనపూరు వెళ్తున్నా నువ్వు రా అని చెప్పి మార్గ మధ్యలో తన బైక్ పైన భాదితున్ని ఎక్కించుకొని, కొంతదూరం పోయిన తర్వాత నిందితుడు తన బైక్ ఆపి మందు తీసుకొని వచ్చి బాధితున్ని మందు తాపి నువ్వు బంగారం తీసుకున్నాం జాగ్రతగా పెట్టుకుంట అని అతని నుండి తీసుకొని మళ్ళీ మందు తీసుకొని వస్తా అని భాదితుణ్ణి నమ్మించి మోసం చేసి బంగారాన్ని దొంగలించడం జరిగింది.ఇట్టి కేసులో 2 తులాల బంగారు నాను ను సీజ్ చేయడం జరిగింది. రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వం ఋణ మాఫీ తర్వాత తేది 12.08.2024 రోజున పిర్యాదుదారుడు తలారి కాషాప్ప వయస్సు 52 సంవీరాలు, పర్వతపల్లి, బషీరాబాద్ మండలం , బషీరాబాద్ లోని దక్కన్ గ్రామీణ బ్యాంక్ లో క్రాప్ లోన్ తీసుకొని మిర్చి బండి దగ్గర మిర్చిలు తింటుండగా నేరస్థుడు తనకి తాను పిర్యాదుదారున్నీ పరిచయం చేసుకొని నేను కూడా పర్వతపల్లికి వెళు ‿న్నా అని తన బైక్ పైన ఎక్కించుకొని క్రాప్ లోన్ పైసలు 35,000 రూపాయలు తీసుకొని తన బైక్ కవర్ లో పెట్టుకొని కొంత దూరం పోయిన తర్వాత మార్గ మధ్యలో పిర్యాదుదారున్నీ మందు త్రాగించి , పెట్రోల్ పోసుకొని వస్తా ఇక్కడే ఉండు అని నమ్మించి మోసం చేయడం జరిగింది.ఇట్టి కేసులో 35,000 సీజ్ చేయడం జరిగింది. 11.08.2024 రోజున ఫిర్యాదు దారుడు జుట్టు నర్సింహులు ఎడ్లను కొనడం కొరకు కోస్గి మార్కెట్ కు రాగా నేరస్థుడు మార్కెట్ లో ఉన్న ఎడ్లను చూపించి ఈ ఎడ్లు నయే కొనుక్కో అని చెప్పి పిర్యాదుదారుని దగ్గర ఉన్న 60000 రూపాయలు తీసుకొని డిసిఎం తీసుకొని వస్తా అని చెప్పి నేరస్థున్ని నమ్మించి మోసం చేయడం జరిగింది.ఇట్టి కేసులో మొత్తం 60,000 రూపాయలు సీజ్ చేయడం జరిగింది. అడవిమీద నర్సింహులు నాగరం గ్రామం, కోడంగల్ మండలం నేరస్థున్ని నుండి మూడు కేసులలో మొత్తం కలాపి 2 తులాల బంగారం,95,000 రూపాయల డబ్బును మరియు నేరస్థుడు ఉపయోగించిన బైక్ ను సీజ్ చేయడం జరిగింది. ఇట్టి కేసును చేదించిన సి సి ఎస్ ఇన్స్పెక్టర్ బలవంతయ్య, కరణ్ కోట్ సర్కిల్ ఇన్స్పెక్టర్



ఆశోక్, కరణ్ కోట్ ఎస్సై విట్టల్ రెడ్డి, హెడ్ కాన్స్టేబుల్ లు చెన్నయ్య గౌడ్, గోవిందప్ప, పోలీస్ కాన్స్టేబుల్ లు కృష్ణ రెడ్డి, అంజప్ప, సత్తయ్య, రాఘవేందర్ రెడ్డి, రామకృష్ణ లకు రివార్డ్స్ ఇవ్వడం జరిగింది.

## ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్.చిరుఅభిమానులు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలి.

### ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



మొగల్లూరు **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి అభిమానులు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కోరారు. చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో బాగంగా మూడవ రోజు ఆదివారం పేరుపాలెం సౌత్ గ్రామంలో నరసాపురం అశ్విని ఆసుపత్రి వైద్యులు, జనసేన డాక్టర్స్ సెల్ సభ్యుడు మాదంశెట్టి కోటేశ్వరరావు ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంబించి మాట్లాడారు. చిరు జన్మదిన వేడుకలు పురస్కరించుకుని వారం రోజులు పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజల కష్టాల్లో మెగా అభిమానులు మమేకమయ్యి వారి వంతు సహకారం చేయడం అభినందనీయమన్నారు. సుమారు 900 మంది రోగులు ఈశిబిరంలో పాల్గొని వైద్య పరిక్షలు చేయించుకోగా అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ మేళం బన్ను వైద్య శిబిరం ఏర్పాట్లు చేయగా జిల్లా అధ్యక్షుడు కోపెల్ల శ్రీనివాస్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, కొల్లాటి గోపి, నరసాపురం పార్శా అధ్యకుడు సిహెచ్ నాగబాబు, అడ్డాల బాబి, దూసనపూడి కోటి, లక్కు బాబి, తిరుమాని లక్ష్మీనర్సింహమూర్తిలు పాల్గొనగా పలువురు వైద్యులు శిబిరంలో సేవలందించారు.

## వైభవంగా శ్రీ ముత్తు మారమ్మ జాతర

### అమ్మవారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, శాసనసభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి



నందలూరు, **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** మండలంలోని నాగిరెడ్డిపల్లె లో వెలసిన శ్రీ ముత్తుమారమ్మ తల్లి జాతర మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున అంబళ్లను సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయ ధర్మకర్త స్వామి ఏలుమలై ఆహ్వానం మేరకు రాజ్యసభ సభ్యులు(ఎంపీ) మేడా రఘునాథరెడ్డి, రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఆలయ మర్యాదలతో శాలువా, పూలమాలతో వారిని సత్కరించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట జడ్పిటిసి దాసరి పెంచలయ్య, గడికోట వెంకట సుబ్బారెడ్డి, అరిగెల సౌమిత్రి, గంపా సుధాకర్, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, సుబ్బరామిరెడ్డి, గుండు మల్లికార్జున రెడ్డి, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, నందలూరు ఉపసర్పంచ్ ఇబ్బు, ఆనంద్ కుమార్, ఆనాల మధు యాదవ్, మధు రాజు,మహబూబ్ బాషా, నరసింహ రెడ్డి, ఎముక దుర్గయ్య, యోగీశ్వర్ రెడ్డి, అన్నం నాగేంద్ర మూర్తి, పాలగిరి సుధాకర్ రెడ్డి, పెనుబాల నాగ సుబ్బయ్య, కాకి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## సిస్టం ట్యాంకును వాడుకలోకి తేవాలి



నార్పల **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** మండల కేంద్రం లోని పోలీస్ క్వార్టర్స్ సమీపంలోని సిస్టం ట్యాంకును వాడుకలోకి తీసుకురావాలని స్థానిక కాలనీవాసులు కోరుచున్నారు. మండల కేంద్రంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారంలో భాగంగా మండల కేంద్రంలో గత పంచాయతీ పాలకవర్గం ఏర్పాటుచేసిన సిస్టం ట్యాంకులు నిరుపయోగంగా ఉన్నాయని, వీటిని వాడుకలోకి తీసుకురావడం వల్ల తాగునీటి నివారణకు ఉపయోగం ఉంటుందని ప్రజలు అంటున్నారు. ఇక్కడి సిస్టం ట్యాంకు బోరు లో నీరు ఉన్నను పంచాయతీ అధికారులు సిస్టం ట్యాంకును వాడుకలోకి తీసుకురావడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గతంలో వార్డు మెంబర్ గా పనిచేసిన పప్పురు బాషా ఆరోపించారు. మండల కేంద్రంలో నెలకొన్న తాగునీటి సమస్య నివారణలో పంచాయతీ పాలకవర్గం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ఆరోపించారు. గతంలో మేజర్ పంచాయతీలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడినప్పుడు అప్పటి పాలకవర్గం కాలనీల వారీగా సిస్టం ట్యాంకులను ఏర్పాటు చేసి తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుందని ప్రజలు గుర్తు చేస్తున్నారు. తరువాత వచ్చిన పాలకవర్గాలు సిస్టం ట్యాంకుల ను నిర్వహించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించడం వల్ల మండల కేంద్రంలో ప్రస్తుతం తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఏర్పడిందని అంటున్నారు. కాలనీవాసులకు సిస్టం బ్యాంకుల వల్ల ఉపయోగం ఉంటుందని, తాగునీటి ఎద్దడి నివారణకు సిస్టం ట్యాంకులు ఉపయోగకరంగా ఉంటాయని ప్రజలు అంటున్నారు. పోలీసు క్వార్టర్స్ సమీపంలోని సిస్టం ట్యాంకును ఇప్పటికైనా పంచాయతీ పాలకవర్గం వాడుకలోకి తీసుకురావాలని సమీప కాలనీవాసులతోపాటు ప్రజలు కోరుతున్నారు.

## తబితా ఆశ్రమంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు....

-ఆత్మీయ బంధానికి ప్రతీక రక్షాబంధన్

-తబితా ఆశ్రమ పిల్లలకు అండగ ఉంటాం...

- మేడ చక్రపాణి, మంచిగట్ల దయాకర్....



రామగుండం **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :**ఆత్మీయ బంధానికి ప్రతీక రక్షాబంధన్ అన్నచెల్లేళ్ల బంధానికి చేప్పలేనీ ప్రేమ రక్షాబంధన్, అన్నా చెల్లెళ్ల అనురాగ బంధానికి అంతులేని గౌరవం కల్పించే పండుగే రాఖీ పండగ అని, గోదావరిఖని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మేడ చక్రపాణి గారు ఐక్య వేదిక స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు మంచికట్ల దయాకర్ పేర్కొన్నారు.రామగుండం తబితా ఆశ్రమంలో బుధవారం రోజున ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ మద్దెల దినేష్ నేతృత్వంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జర్గిందన్నరు.రాఖీ పండుగ వేడుకలు అంటే కుటుంబంలో అన్నయలకు తమ్ములకు అక్క చెల్లెళ్ల ఆత్మీయత అనురాగాలు వారి వివాహాల అనంతరం కూడా కొనసాగెందుకు ఈ రాఖీ పండుగ తోడ్పాడుతుందనీ, అన్నయ్య క్షేమంగా ఉండాలని అమ్మలా లాలించి నాన్న ల ఆదరించాలని ఆకాంక్షిస్తూ సోదరి తన అన్నదమ్ములకు రక్ష కట్టి నా రక్షణ బాధ్యత నీదే అంటు గుర్తు చేస్తారు. జీవితాంతం రక్షణగా నిలుస్తానని మాట ఇస్తూ సోదరుడు తన తోబుట్టువుకు శుభాకాంక్షలు ఆశీస్సులతో పాటు కానుకలు ఇచ్చి సంతోష పెట్టడం సంప్రదాయం గా వస్తుందన్నారు.మద్దెల దినేష్ మాట్లాడుతూ. తబితా ఆశ్రమంలో సేద తీరుతున్న పిల్లల మా కుటుంబ సభ్యులే అని వారి మధ్య ప్రతి ఎడాది రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. అడ్వకేట్స్ కొప్పుల నరేష్, బాను కృష్ణ లు మాట్లాడుతూ. తబితా ఆశ్రమ పిల్లలను చూసుకోవడం వారికి అండగా నిలవడం చాలా గొప్ప విషయం అని వారందరినీ గారు ప్రత్యేకంగ అభినందించారు.మావంతు కూడా పిల్లలకు సహయ సహకారాలు ఉంటాయని అతిధులు పిల్లలకు హామీ ఇచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఏం.ఏ గౌస్, కళాకారులు రచయిత వై లెనిన్, తోడుకునూరి రమేష్ తో పాటు వీరేందర్ నాయక్ విమల భారత్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వృత్తిలో అభినందనలు... ఆర్ట్ ఫోటోగ్రాఫర్ గా అవార్డులు....



రామడుగు, **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** వృత్తి రీత్య పోలీసు ఉద్యోగం నిర్వర్తిస్తున్నాడు కానీ...ఆయన ప్రవృత్తి మాత్రం ఆర్ట్ ఫోటోగ్రాఫర్ గా ప్రకృతిలోని వింత విశేషాలు సామాజికంగా అనేక చిత్రాలు తన కెమెరాలో బంధిస్తూ పలువురు నుండి విశేషంగా మన్ననలు పొందుతున్నాడు దాసరి మహేష్.. ఆగస్టు 19న ప్రతి ఏడాది ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం నిర్వహిస్తుంటారు.. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన దాసరి మల్లేష్ వృత్తిరీత్యా కరీంనగర్ జిల్లా కేంద్రంలోపోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు.. దాసరి మల్లేష్ కు చిన్నప్పటినుంచి ఆర్ట్ ఫోటోగ్రాఫర్ అంటే మక్కువ.దీంతో ఇటు వృత్తిరీత్యా శాంతి భద్రతలు కాపాడే పోలీస్ విధులు నిర్వర్తిస్తూనే ఉన్న కొద్ది సమయం లోనే ఆర్ట్ ఫోటోగ్రాఫర్ గా సమాజంలో జరిగే సామాజిక గిరిజన ప్రాంతాలలో ప్రతినిత్యం జరిగే తమ వృత్తి పనులపై తనదైన జీవనశైలిని మల్లేష్ తన కెమెరా చిత్రాల ద్వారా బంధిస్తూనే ఉన్నాడు.. దాసరి మల్లేష్ బంధించిన చిత్రాలను పలు జిల్లా రాష్ట్ర స్థాయిలో కూడాఎన్నో అవార్డులు బహుమతులు గెలుపొందాడు. గత ఏడాది కూడా బెస్ట్ న్యూస్ పిక్చర్ విభాగంలో కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి రిజర్వుడు ఆర్ఐ శ్రీధర్ రెడ్డి సురేష్ రజనీకాంత్ లప్రోత్సాహంతో జిల్లా స్థాయిలో అవార్డులు సొంతం చేసుకుంటున్నాడు.

## ఐటీడీఏ పీవోగా జెసి ధాత్రిరె రెడ్డి అదనపు బాధ్యతలు




బుట్టాయిగూడెం **ఆగస్టు 18 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం,కే ఆర్ పురం ఐటీడీఏ పీవోగా జేసీ ధాత్రిరె డ్డికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. కలెక్టర్ వెట్రిసెల్వి ఈ మేరకు శనివారం ఉత్తర్వులు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇక్కడ పీవోగా పని చేసిన మల్లవరపు సూర్యతేజ గత నెల 23న నెల్లూరుకు బదిలీ అయ్యారు. అప్పటి నుంచి కేఆర్ పురం ప్రత్యేక ఉపకలెక్టర్ శ్రీనుకుమార్ ఇన్చార్జిగా వ్యవ హరిస్తున్నారు. ఐటీడీఏలో ఓ కీలక అధికారిని సరెండర్ చేస్తూ మరో అధి కారి గిరిజన సంక్షేమశాఖకు లేఖ రాసినట్లు తెలిసింది.

## రైతు రుణమాఫీపై.. సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్



**హైదరాబాద్, :** సీఎం రేవంత్ రెడ్డి మాటలు చూస్తే ఆయన చిరాకులో ఉన్నట్టు అర్థమవుతోందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సీఎం చెప్పేవరకు భాక్రానంగల్ ప్రాజెక్టు తెలంగాణలో ఉందని తమకు తెలియదని సెటైర్లు వేశారు. కొడంగల్‌లో అయినా, వేరే ఏ ఊర్లోనైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగిందని చెబితే తాను రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. దీనిపై మీడియా చర్చకు రావాలన్నారు. "మీరూ (సీఎం రేవంత్) చేసిన రుణమాఫీ నిజమైతే.. నీ నియోజకవర్గానికే మీడియాతో కలిసి వెళ్దాం. ఒక్క రైతు వేదికలో వంద శాతం రుణమాఫీ జరిగిందని ఒక్క రైతు చెప్పిన నేను రాజకీయాలను వదిలేస్తా. సీఎంకు దమ్ముంటే నా సవాల్ ను స్వీకరించాలని ఛాలెంజ్ చేస్తున్నా. సెక్యూరిటీ లేకుండా ప్రజల్లోకి వెళితే రేవంత్ రెడ్డిని ప్రజలు ఫుట్బాల్ ఆడుతారు. సగం కూడా రుణమాఫీ చేయకుండా మొత్తం సంపూర్ణంగా రుణమాఫీ చేశామని చెబితే అది సంపూర్ణంగా దిగజారటమే. రుణమాఫీ పచ్చి మోసం, పచ్చి దగా. రైతులను మోసం చేసినందుకు సీఎం పై చీటింగ్ కేసు పెట్టాలె. రేవంత్ రెడ్డి పిచ్చి, పిచ్చి మాటలు మానేయాలి. నువ్వు రైతుల దగ్గరకు పోతే వాళ్లు నీతో చెడుగుడు ఆడుతారు. ఇంత దిగజారుడు ముఖ్యమంత్రి, దివాళా తీసిన ముఖ్యమంత్రిని ఎక్కడ చూడలేదు" అని కేటీఆర్ అన్నారు. రుణమాఫీని ఏకకాలంలో చేస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ దుయ్యబట్టారు. ఈ వ్యవహారంలో రైతులను మోసం చేసినందుకు రేవంత్‌పై చీటింగ్ కేసు పెట్టాలన్నారు. సీఎం మాటలు చూస్తే మానసిక పరిస్థితి మీద అనుమానం కలుగుతోందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమైనా కుటుంబ సభ్యులు ఆయన్ను సరిగ్గా చూసుకోవాలని కోరారు. రాష్ట్రంలో నేరాలు, ఘోరాలు జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి మాటి మాటికి ఢిల్లీ వెళ్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ఇప్పటి వరకు 19 సార్లు సీఎం ఢిల్లీ వెళ్లారని, తనకు తెలిసి ఇదో రికార్డ్ అని అన్నారు. కేసీఆర్ తన పదేళ్ల పాలనలో ఇన్నిసార్లు ఢిల్లీ పోయినట్టు లేదన్నారు. పాపం సీఎం రేవంత్ ఇంకెన్నిసార్లు వెళ్లాలో అని కేటీఆర్ సెటైర్ వేశారు. ప్రభుత్వ టీచర్లను పట్టుకుని సీఎం స్థాయి వ్యక్తి ఇంటర్, డిగ్రీ ఫెయిల్ అయిన వాళ్లు అని మాట్లాడటం సరికాదని మండిపడ్డారు.

## రాజ్యాంగ పదవిలో ఉండీ ఆర్థిక వ్యవస్థ నాశనానికి ప్రయత్నం..

### రాహుల్ గాంధీని ఉద్దేశించేనా..



**న్యూఢిల్లీ,:** భారత ఆర్థిక వ్యవస్థను నాశనం చేసేందుకు "రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి" ప్రయత్నిస్తున్నారని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. యూఎస్ షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదికపై రాహుల్ గాంధీ చేస్తున్న వ్యాఖ్యల గురించే ఆయన ఈ వ్యాఖ్యలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సెబీ చీఫ్ మాధబి పూరి బుచ్‌ని లక్ష్యంగా చేసుకుని ఇటీవల హిండెన్‌బర్గ్ ఓ రిపోర్టుని విడుదల చేసింది. ఆమెకు అదానీ గ్రూపులో షేర్స్ ఉన్నాయని ఆరోపించింది.అయితే, ఈ ఆరోపణల్ని సదరు కంపెనీ తిప్పికొట్టింది. బీజేపీ నేతలు కూడా ఈ రిపోర్టును కొట్టిపారేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చేందుకు కొందరు విదేశీ శక్తులతో చేతులు కలిపి పనిచేస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపించారు. శుక్రవారం నేషనల్ లా యూనివర్సిటీ (ఎన్ఎల్‌యు)లో న్యాయ విద్యార్థులను ఉద్దేశించి ధన్‌ఖర్ మాట్లాడుతూ, భారతదేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడానికి ఒక కథనాన్ని తీసుకువచ్చారని దీని గురించి తాను చాలా ఆందోళన చెందుతున్నానని అన్నారు. "గత వారంలో రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి బాగా ప్రచారం పొందిన మీడియాలో ప్రకటించినప్పుడు నేను చాలా ఆందోళన చెందాను. మన ఆర్థిక వ్యవస్థ నాశనం చేసే కథనానికి మద్దతు ఇస్తూ, సుప్రీంకోర్టు సుమోటోగా విచారించాలని అభ్యర్థించిన సమయంలో నేను చాలా ఆందోళన చెందాను" అని ధన్‌ఖర్ అన్నారు. దేశ శ్రేయస్సు కంటే పక్షపాతం మరియు స్వప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చే శక్తులను తుదముట్టించాలని ఆయన యువతను కోరారు. మన దేశం కంటే పక్షపాత్రం, స్వప్రయోజనాలు ఎక్కువగా భావించే శక్తుల్ని తిప్పికొట్టాలని సూచించారు. గతంలో హిండెన్ బర్గ్ నివేదికను ప్రస్తావిస్తూ ఈ విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని రాహుల్ గాంధీ కోరాడు. రాహుల్ గాంధీ పేరుని తీయకుండా ధన్‌ఖర్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు కనిపిస్తోంది.

## ఏపీ సీఎంతో టాటా గ్రూప్ చైర్మన్ భేటీ..

## పెట్టుబడులపై కీలక నిర్ణయం..





**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం అయ్యారు టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్.. పారిశ్రామిక అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇచ్చేందుకు, ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం.. దేశంలో పేరున్న పారిశ్రామిక వేత్తలు, ఆయా రంగాల నిపుణులతో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు కానుంది.. సీఎం చంద్రబాబు చైర్మన్‌గా, టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ కో-చైర్మన్‌గా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయనున్నారు.. పారిశ్రామికాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఈ టాస్క్ ఫోర్స్ పనిచేయనుంది.. ఇక, అమరావతిలో సీఐఐ భాగస్వామ్యంతో స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటుకు నిర్ణయం. ఈ సంస్థ ఏర్పాటులో భాగస్వామికానుంది టాటా గ్రూప్. రాష్ట్రంలో పెట్టుబడుల అంశంపై టాటా గ్రూప్ చైర్మన్‌తో చర్చలు జరిపారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, స్వర్ణాంధ్రప్రదేశ్- విజన్ 2047 రూపకల్పన అంశాలపై సమావేశంలో చర్చకు వచ్చాయి.. 2047 నాటికి ఏపీని నంబర్ వన్ ప్లేస్‌లో నిలపడమే లక్ష్యంగా చర్చించినట్టుగా తెలుస్తోంది.. ఇక, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మేధావులు, పరిశ్రమల ప్రముఖులు సభ్యులుగా స్వర్ణ ఆంధ్రప్రదేశ్ ఏ 2047 ఆర్థికాభివృద్ధి కోసం టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం అన్నారు.. చంద్రశేఖరన్ ఈ టాస్క్‌ఫోర్స్‌కు కో-ఛైర్‌గా ఉంటారని ప్రకటించడానికి నేను సంతోషిస్తున్నాను అన్నారు.. ఎయిర్ ఇండియా, విస్తారాతో ఎయిర్ కనెక్టివిటీని మెరుగుపరచే అంశంపై చంద్రశేఖరన్ తో చర్చించాం. వివిధ రంగాలలో అనేక ఇతర కంపెనీల భాగస్వామ్యం కల్పించే అంశం పైనా చర్చించామని వెల్లడించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

## జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల





**న్యూఢిల్లీ,:** జమ్మూకాశ్మీర్ కి సంబంధించి తొలిసారి ఎన్నికలు జరుగనున్నాయి. తాజాగా ఎన్నికలకు సంబంధించి చీఫ్ ఎన్నికల కమిషనర్ షెడ్యూల్ ని విడుదల చేశారు. హర్యానా, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాల్లో సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో ఎన్నికలు జరుగనున్నాయి. ముఖ్యంగా ఆర్టికల్ 370 రద్దు తరువాత జమ్మూ కాశ్మీర్ లో తొలిసారిగా ఎన్నికలు జరుగుతున్నాయి. మూడు దశల్లో జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 01న జమ్మూ కాశ్మీర్ లో ఎన్నికలు జరుగనున్నాయి. హర్యానాలో అక్టోబర్ 01న ఎన్నికలు జరుగనున్నాయి. హర్యానాలో 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అక్టోబర్ 04న జమ్మూ కాశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఫలితాలు విడుదల చేయనున్నారు. ఒకే విడుతలో హర్యానాలో ఎన్నికలు నిర్వహించడం గమనార్హం. కానీ జమ్మూ కాశ్మీర్ లో మాత్రం మూడు విడుతల్లో ఎన్నికలు జరుగనున్నాయి.

# సర్వతోముఖాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం




ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు పూర్తయింది. సమిష్టి పోరాటంతో వైసీపీ విధ్వంస పాలనకు చరమగీతం పాడిన కూటమి ప్రభుత్వం, ప్రజలు ఆశించినట్టుగా స్వర్ణాంధ్ర లక్ష్యంగా పనిచేస్తున్నది. సంక్షేమానికి, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ జవాబుదారీతనంతో కూడిన పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తున్నది. అధికారం చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ల్యాండ్ టైటిల్ చట్టం రద్దు, పేదలకు పింఛను పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన నిర్వహణ లాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రతీరోజు అధికారులతో సమీక్షలు జరుపుతూ, శ్వేతపత్రాలు విడుదల చేసి ప్రజలకు వాస్తవాలు వివరిస్తున్నారు. మద్యం, మట్టి, మైనింగ్, ఇసుక ఇలా ప్రకృతి సంపదనంతా దోచేసుకున్న వైసీపీ నేతల అక్రమాలను సాక్ష్యాధారాలతో వెలుగులోకి తీసుకొస్తున్నారు. గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడానికి నిత్యం కృషి చేస్తున్నారు. సంపద సృష్టి, ఉపాధి కల్పనకు దోహదపడేలా పారిశ్రామికవేత్తలకు భరోసా కల్పిస్తున్నారు. తద్వారా నైపుణ్య యువతకు రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కూడా సహకారం అందిస్తుండడంతో త్వరితగతిన రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్లడానికి అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పోయినా ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్లు ఒకటో తేదీనే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఇచ్చే ఏర్పాట్లు చేయడంలో సఫలీకృతం అయ్యారు. ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు పడే ఏర్పాట్లు చేశారు. అన్న క్యాంటీన్లు తిరిగి





తెరుచుకునేలా ఆదేశాలు జారీ చేశారు. పేదలకు ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు అందించడంతో పాటు, ఉపాధి హామీ పథకం కింద మరో రూ.30 వేలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. రూ.1,29,972 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టి, బడ్జెట్‌లో నీటిపారుదలకు, సంక్షేమానికి పెద్దపీట వేశారు. జలవనరుల శాఖకు రూ.13,308 కోట్లు, సంక్షేమానికి రూ.15,140 కోట్లు కేటాయించి తమ ప్రభుత్వ లక్ష్యాన్ని చెప్పకనే చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమై పదేళ్లుగా అపరిష్కృతంగా ఉండిపోయిన విభజన సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలోని నాయకులు, అధికారులు కుమ్మక్కై రాష్ట్రాన్ని ఎలా దోచుకున్నారో, ప్రజలపై ఎంత ఆర్థిక భారాన్ని మోపారో గణాంకాలతో సహా శ్వేతపత్రాల రూపంలో ప్రజలు ముందు పెట్టింది కూటమి ప్రభుత్వం. వాటి ప్రకారం జగన్ పాలనలో అప్పులు, చెల్లింపుల భారం రూ.9,74,556 కోట్లు. వివిధ విభాగాలకు పెండింగ్ బకాయిలు రూ.1,35,224 కోట్లు. ఒక్క విశాఖలోనే 121 ఎకరాల విలువైన ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి తెచ్చింది రూ.1,914 కోట్లు. ఇలా వివిధ రకాలుగా జగన్ పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసం మొత్తం విలువ రూ.12,93,261 కోట్లు. విద్యుత్ రంగానికి జరిగిన నష్టం రూ.1.9 లక్షల కోట్లు. ఇదే సమయంలో గత ప్రభుత్వం వివిధ శాఖలకు చెందిన కోట్లాది రూపాయలను దారి మళ్లించిన వివరాలు కూడా బయటపెట్టారు. వాటి ప్రకారం కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం స్థానిక సంస్థలకు కేటాయించిన 15వ ఆర్థిక సంఘం నిధుల్లోంచి రూ.5,500 కోట్లు వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించింది. వాటిలో పంచాయితీలకు సంబంధించినవే రూ.3,198 కోట్లు. మిగతా రూ.2,302 కోట్లు జిల్లా, మండల పరిషత్తులకు ఇచ్చినవి. పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గత ఐదేళ్ళలో వివిధ పథకాల కింద రాష్ట్రానికి కేటాయించిన నిధుల్లో రూ.1,355 కోట్లు దారి మళ్లించారు. గ్రామాల్లో ప్రతీ ఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్లు అమర్చేందుకు ఉద్దేశించిన జల్ జీవన్ మిషన్ పథకానికి నాబార్డు నుంచి రుణంగా తీసుకున్న రూ.700 కోట్లను జగన్ ప్రభుత్వం మళ్లించింది. 2023-24లో తీసుకున్న ఈ రుణానికి రాష్ట్ర వాటా సమకూర్చకుండా పక్కదారి పట్టించింది. లక్షకు పైగా జనాభా గల పట్టణాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు అమృత్ పథకం 1.0, 2.0 కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.1,639.43 కోట్లలో రూ.840.67 కోట్లనే వైసీపీ ప్రభుత్వం విడుదల చేసింది. మిగతా రూ.798.76 కోట్లను దారి మళ్లించేసింది. ఈ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద ఇవ్వవలసిన రూ.574.71 కోట్లను ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసింది. ఒక్క సాక్షి పత్రికకు ప్రకటనల రూపంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం దోచిపెట్టిన సొమ్ము అక్షరాలా రూ.403 కోట్లు. టీడీఆర్ బాండ్ల రూపంలో రూ.2వేల కోట్లకు పైగా కమీషన్ల రూపంలో నొక్కేశారు. ఒక్క ఏపీ ఫైబర్ నెట్ సంస్థలోనే రూ.151 కోట్లకు ఎలాంటి బిల్లులు కనిపించడం లేదంటే వైసీపీ ప్రభుత్వ దోపిడీని అర్థం చేసుకోవచ్చు. ఒకవైపు సుపరిపాలన సాగిస్తూనే, మరోవైపు వ్యవస్థల ప్రక్షాళనకు నడుం బిగించింది కూటమి ప్రభుత్వం. గంజాయి సాగుని నిర్వీర్యం చేస్తున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొనేలా చర్యలు చేపడుతున్నారు. గత ఐదేళ్ళలో రాష్ట్రాభివృద్ధికి సైంధవుడిలా అడ్డుపడిన జగన్‌రెడ్డి అండ్ కో... అధికారం కోల్పోయినా కూడా ప్రజా తీర్పును గౌరవించకపోగా, ఇప్పటికీ కూటమి ప్రభుత్వాన్ని బలహీనపరిచే కార్యక్రమాలనే చేస్తున్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల నిరంతర కృషికి అందరూ అండగా నిలబడాలి. జగన్ భ్రష్ట విధానాల కారణంగా అతలాకుతలమైన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టే పనిలో అందరూ భాగస్వాములు కావాలి.

# ఎన్నాళ్లకెన్నాళ్లకు ఈ ప్రజాస్వామ్య పరిమళం!



ఇటీవల తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ప్రజాస్వామ్య పరిమళం తెలుగు సమాజాన్ని ఆహ్లాదపరిచింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి మీద బీఆర్ఎస్ నాయకులు చేసే అతిపెద్ద విమర్శ 'ఆయన పెద్దగా చదువుకోలేదు, ఆయనకు ఏం తెలియదు' అన్నది. కానీ ఆయన ప్రజాస్వామిక విలువలను, సమాజాన్ని బాగా చదివి ఆకళింపు చేసుకున్న, నిఖార్సైన విద్యాధికుడని ఈ అసెంబ్లీ సమావేశాలు నిరూపించాయి. 2004 నుంచి 2009 దాకా ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీ నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ప్రధాన ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు మధ్య పోటాపోటీ వాతావరణాన్ని ప్రతిబింబించేది. రాష్ట్ర సమస్యలు, అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో ఇద్దరికీ అవగాహన ఉండటంతో సుదీర్ఘ చర్చలు సాగేవి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అంశం కూడా ఆ చర్చల్లో ప్రధానపాత్ర అయ్యింది. ఇక 2009 తర్వాత ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అన్నదే అతి ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రులు ఎందరు మారినా ప్రధాన అజెండా ప్రత్యేక తెలంగాణ అంశమే. ఈ అంశం నుంచే తిరుగులేని నాయకుడిగా ఎదిగిన కేసీఆర్ హయాంలో తెలంగాణలో పాలన ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతుందని ప్రజలు ఆశించారు. ఉద్యమంలోంచి పుట్టిన పార్టీకి నాయకుడిగా ఎదిగిన పెద్దమనిషి ప్రజాస్వామ్య విలువల్ని కాపాడుతారని తెలంగాణ సమాజం భావించింది. కానీ 2014-2023 మధ్య తెలంగాణ అసెంబ్లీలో ఆ అంచనాలన్నీ తలకిందులయ్యాయి. "మీకేం తెల్వదు.... సోయి లేదా.... తెల్వకుండా మాట్లాడకు.... ఏయ్ నే చెప్తున్నాగా వినండి... నాకన్నా ఎక్కువ తెలుసా..." బహిరంగ సభల్లో మాట్లాడే ఈ భాష తెలంగాణ అసెంబ్లీలో 2014-2023 మధ్య తరచుగా వినిపించేది. ప్రతిపక్షం అంటే గౌరవం ఏ మాత్రం ఉండేది కాదు. వారికి బాధ్యతాయుతంగా సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్న భావనతో ఏకంగా సభలో ప్రతిపక్షమే లేకుండా చేయడానికి జరిగిన ప్రయత్నాలను చూశాం. సందర్భం ఏదైనా, సమస్య ఏదైనా ఇదొక్కటే ధోరణిగా కేసీఆర్ ముఖ్యమంత్రి హయాం నడిచిపోయింది. అసెంబ్లీలోనే అనుకుంటే పొరపాటుబీ సభ బయటకు వచ్చాక కూడా అదే ధోరణి! ఏ జర్నలిస్ట్‌కూ సభలో జరిగిన దాని గురించి అడిగే అవకాశమే లేదు. ఏదైనా సందర్భంలో జర్నలిస్ట్‌ల నుంచి ప్రశ్నలెదురైనా, "ఏంటయ్యా... ఏం ప్రశ్న అది... నీకు తలకాయ ఉందా? నువ్వు ఏ ఛానెల్లో పని చేస్తున్నావు... నాకు తెల్వదులే నువ్వు చెప్పు..." ఇలా అహంకారపూరిత సమాధానాలతో దాదాపు దశాబ్ద కాలం వెళ్లిపోయింది. తెలంగాణ సమాజ ఆకాంక్షలకు తగ్గట్టుగా 2023లో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కొత్త ప్రభుత్వం ఏర్పడింది. రేవంత్‌రెడ్డి హయాంలో ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రతి అసెంబ్లీ సమావేశంలోనూ స్పష్టంగా కనిపించింది. ప్రతిపక్షం ఏ ప్రశ్న వేసినా ముఖ్యమంత్రి లేదా ఒకరిద్దరు ముఖ్యులు మాత్రమే అందరి తరపున సమా ధానాలు చెప్పే ధోరణికి ఫుల్‌స్టాప్ పడింది. ప్రతి మంత్రిత్వశాఖ తరపున ఆయా మంత్రులే లేచి నిక్కచ్చిగా, స్పష్టంగా, ఆత్మవిశ్వాసంతో తమ ప్రభుత్వ వైఖరిని చెప్పగలిగే పరిస్థితి వచ్చింది. ఈ వ్యవహారం కన్నుల పండుగగా అనిపించింది. కేసీఆర్ కాలంలో జరిగిన దానికి పూర్తి భిన్నంగా అవసరమైన సందర్భాల్లో మాత్రమే సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడ్డం కొందరికి ఆశ్చర్యం కూడా కలిగించింది. ఈ విషయంలో సీఎంతో పాటు శాసన సభ వ్యవహారాలను పర్యవేక్షించిన మంత్రి డి. శ్రీధర్‌బాబు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించాలి. ఇక ప్రభుత్వ విధానాలు, సమస్యలు, పరిష్కారాల విషయంలో అధికారపక్షంలో వివిధ వర్గాలకు చెందిన నాయకులు స్వేచ్ఛగా మాట్లాడడం కొత్తగా తెలంగాణ అసెంబ్లీలో కనిపించిన దృశ్యం. ఎప్పుడూ రాజకీయ ప్రయోజనం కలిగించే పాపులర్ అంశాలే కాకుండా సమాజానికి అత్యవసరమైన విద్య, వైద్యం తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చ జరగడం ఆరోగ్యకరమైన సంకేతం. విద్యా, ఉపాధి రంగాలపై కేవలం సుదీర్ఘ చర్చలకే పరిమితం కాకుండా బడ్జెట్ కేటాయింపుల విషయంలోనూ అదే అనుకూలత ప్రస్ఫుటంగా కనిపించింది. విద్య, వైద్యం, ఉపాధి మాత్రమే కాదుబీ తెలంగాణ సమాజానికి అవసరమైన ప్రతి రంగం మీద సావధానంగా, నిశితంగా, క్షుణ్ణంగా చర్చలు జరిగాయి. అంతకన్నా ముఖ్యమైన విషయం ఒకటి ఉంది. అదేమిటంటే- ఈ చర్చల్లో ప్రధాన ప్రతిపక్షం భాగస్వామి అయింది అనడం కన్నా అయ్యేలా ప్రభుత్వం చూసుకుంది అని చెప్పొచ్చు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించే ఏ ప్రశ్న వచ్చినా అధికారపక్షం దూకుడు ధోరణితో సభను ఇంకాస్త వేడెక్కించి అంశాన్ని పక్కదోవ పట్టించేది. అదీ కాకుంటే సభ నుంచి ప్రతిపక్ష సభ్యుల్ని బలవంతంగా బయటకు పంపేది. ఒక దశలో అధికార పక్షాన్ని ప్రశ్నించి ప్రయోజనం లేదనే పరిస్థితిలో ప్రతిపక్ష సభ్యులే నిర్వీర్యం అయ్యే వాతావరణం కల్పించారు. ఇలా ఎన్నో టక్కుటమార విద్యలతో నాడు అధికారపక్షం ముందుకు నడిచింది. అందుకు పూర్తి భిన్నంగా రేవంత్‌రెడ్డి హయాంలో తెలంగాణ అసెంబ్లీ నడుస్తోంది. తనకే సర్వం తెలుసు అనుకునే నాయకులకు పూర్తి భిన్నంగా సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహారశైలి వుంది. ఆయన సభలో మాట్లాడుతున్నప్పుడు పదేపదే సంబంధిత మంత్రులు, ఆయా ప్రాంతాల, వర్గాల, శాసనసభ్యుల పేర్లను ప్రస్తావించడం, వారి అభిప్రాయాలకు విలువివ్వడం చూశాం. ఈ పరిణతి లేక అధికారపక్షం నుంచి ప్రతిపక్షానికి పడిపోయిన బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ కనీసం ఆ బాధ్యతలు కూడా సరిగా నిర్వర్తించలేక సభకు దూరంగా వుండటాన్ని తెలంగాణ సమాజం జాగ్రత్తగా గమనిస్తోంది. పేరుకు విద్యావంతులైన వాళ్లు కింద పడ్డా పైచేయి తమదే అంటున్నారు. నిజంగా సమాజాన్ని చదువుకున్న విద్యాధికులు పై మెట్టులో ఉన్నప్పటికీ వినయంగా ఉంటున్నారు. తెలంగాణ సమాజానికి ప్రస్తుతం ఇలాంటి నాయకత్వమే అవసరం. ఈ బీజాలు భవిష్యత్తులో బలమైన, నిజమైన ప్రజాస్వామ్య తెలంగాణ నమూనాకి బాటలేస్తాయి.

# వరలక్ష్మీ వ్రతం ప్రాశస్త్యం ఈజీగా చేసుకోవాలంటే..



శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున ఈ వ్రతాన్ని చేసుకోవడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఈ వ్రతం గురించి సాక్షాత్తూ పరమేశ్వరుడే పార్వతీదేవికి చెప్పినట్టు 'స్కాంద పురాణం' పేర్కొంటోంది. భక్తుల పాలిట వరాల కల్పవల్లి అయిన వరలక్ష్మి రూప, గుణ విశేషాలన్నీ శ్రీసూక్తంలో ప్రస్తావితమై ఉన్నాయి. స్త్రీలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు వరలక్ష్మీ వ్రతం ఆచరించడం తప్పనిసరి. లక్ష్మీదేవి సంపదలనిచ్చే తల్లి. సంపదలంటే కేవలం ధనం మాత్రమేకాదు. ధాన్య సంపద, పశు సంపద, గుణ సంపద, జ్ఞాన సంపద మొదలైనవి ఎన్నో ఉన్నాయి. "వర'అంటే శ్రేష్ఠమైన అని అర్థం కూడా ఉంది.

### సిద్ధ లక్ష్మీ మోక్ష లక్ష్మీ జయలక్ష్మీ సరస్వతి
### శ్రీ లక్ష్మీ వరలక్ష్మీశ్చ ప్రసన్న మమ సర్వదా

కార్యసిద్ధి, సంసారబంధ విమోచనం వల్ల సిద్ధించే మోక్షం, ఆటంకాలను అధిగమించి పొందే జయం, విద్య, సంపద, శ్రేష్టత... ఇవన్నీ వరలక్ష్మీ స్వరూపమైన సద్గుణాలు. ఆ గుణాలను పొందడానికి ఉద్దేశించినదే వరలక్ష్మీ వ్రతం. అంతటి విశిష్టమైన ఈ వ్రతాన్ని ఆచరించి, లక్ష్మీ అనుగ్రహాన్ని పొందడానికి తగిన ప్రవర్తన కలిగి ఉండాలని చారుమతి పాత్ర ద్వారా శ్రీ వరలక్ష్మీ వ్రతకథ చెబుతోంది.

ఈ వ్రతం రోజు చదివే వరలక్ష్మీ కథలో.. సాక్షాత్తూ లక్ష్మీ దేవే కలలో సాక్షాత్కరించి, వ్రత విధానాన్ని వివరించడం.. గృహిణిగా చారుమతి ఆదర్శనీయతకు నిదర్శనం. నిస్వార్థత, తోటివారికి మేలు కలగాలనే మనస్తత్వం, ఎలాంటి భేదభావాలు లేకుండా అందరినీ కలుపుకొని పోయే సహృదయత కలిగిన వారినే లక్ష్మీదేవి అనుగ్రహిస్తుందని ఈ కథ తెలియజేస్తోంది. ఈ లక్షణాలను అందరూ అలవరచుకోవాలనే సందేశాన్ని ఇస్తోంది.

### పూజా విధానం..

భక్తితో వేడుకుంటే వరాలందించే తల్లి వరలక్ష్మీ దేవి. ఈ వ్రతాన్నిఆచరించడానికి ఏ నిష్ఠలు, నియమాలు, మడులు అవసరం లేదు. నిశ్చలమైన భక్తి, ఏకాగ్రచిత్తం ఉంటే చాలు. వరలక్ష్మీవ్రతం ఎంతో మంగళకరమైంది. ఈ వ్రతాన్నిచేయడంవల్ల లక్ష్మీదేవి కృపాకటాక్షలు కలిగి ఐశ్వర్యం సిద్ధిస్తుంది. సకల శుభాలుకలుగుతాయి. స్త్రీలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతం ఆచరించడం తప్పనిసరి. లక్ష్మీదేవి సంపదలనిచ్చే తల్లి. సంపదలంటే కేవలం ధనం మాత్రమేకాదు. ధాన్య సంపద, పశు సంపద, గుణ సంపద, జ్ఞాన సంపద మొదలైనవి ఎన్నో ఉన్నాయి. 'వర' అంటే శ్రేష్ఠమైన అనే అర్థం కూడా ఉంది. శ్రావణమాసం రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం రోజున తెల్లవారుజామునే నిద్రలేచి, అభ్యంగన స్నానాన్ని ఆచరించాలి. ఇంటికి ఈశాన్య భాగంలో ఆవుపేడతో అలికి ముగ్గులు పెట్టి, మండపాన్ని ఏర్పాటుచేసుకోవాలి. ఇంటి ఆచారాన్ని బట్టి కలిశం ఏర్పాటు చేసుకుని పూజ చేసుకోవడం లేదా అమ్మవారి ఫొటో లేదా రూపును తెచ్చుకుని పూజించాలి. పూజాసామగ్రి, తోరాలు, అక్షతలు, పసుపు గణపతిని ముందుగానే సిద్ధం చేసుకుని ఉంచాలి.

### తోరం తయారు చేయు విధానం..

తెల్లటి దారాన్ని ఐదు లేక తొమ్మిది పోగులు తీసుకుని దానికి పసుపు రాయాలి. ఆ దారానికి ఐదు లేక తొమ్మిది పూలు కట్టి ముడులు వేయాలి. అంటే ఐదు లేక తొమ్మిది పోగుల దారాన్ని ఉపయోగించి, ఐదు లేక తొమ్మిదో పువ్వులతో ఐదులేక తొమ్మిది ముడులతో తోరాలను తయారుచేసుకుని, పీఠం వద్ద ఉంచి పుష్పాలు, పసుపు, కుంకుమ, అక్షతలు వేసి, తోరాలను పూజించి ఉంచుకోవాలి. ఆవిధంగా తోరాలను తయారుచేసుకున్న తరువాత పూజకు సిద్ధంకావాలి.

### ఆ రోజు వీలుకాకపోతే..

శ్రావణమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాన్నిఆచరించాలి. ఆ రోజున వీలుకాకపోతే తరువాత వచ్చే శుక్రవారాలలో కూడా ఈవ్రతాన్ని చేయకోవచ్చు. వరలక్ష్మీ వ్రతానికి ఆదిదేవతయైన లక్ష్మీదేవి ఒకనాటి రాత్రి సమయంలో చారుమతికి కలలో సాక్షాత్కరించింది. సువాసినులందరూ చేసే ప్రాభవ వ్రతం. 'శ్రీ వరలక్ష్మీ నమస్తు వసుప్రదే, సుప్రదే' శుక్రవారం రోజున జరుపుకునే వరలక్ష్మీవ్రతంతో ధన, కనక, వస్తు,వాహనాది సమృద్ధులకు మూలం. శ్రావణ శుక్రవార వ్రతాలతో పాపాలు తొలిగి లక్ష్మీ ప్రసన్నత కలుగుతుంది.

### కేవలం వరాల కోసం కాదు..

లక్ష్మీ పూజ అంటే కేవలం ధన, కనక, వస్తు రూపాలను అర్థించడానికి కాదు... భావ దారిద్ర్యాన్ని తొలగించాలని ప్రార్థించడానికి. మంచి గుణాలు, సంపద, ఉత్సాహం, కళాకాంతులు, ఆనందం, శాంతం, పెద్దల పట్ల గౌరవం, సామరస్యం, మంచి మనస్తత్వం, లోకహితాన్ని కోరుకోవడం.. ఇవన్నీ లక్ష్మీప్రదమైన లక్షణాలు. వాటిని కోరుకుంటూ లక్ష్మీ పూజ చేసి ఆ తల్లి అనుగ్రహాన్ని పొందాలి.

జనం రిపోర్టర్


సంపాదకీయం

# ఇజ్రాయిల్ దురాగతం!

## (విశ్లేషణ)

హమాస్ ముఖ్య రాజకీయ నేత ఇస్మాయిల్ హనియే హత్యతో ఇజ్రాయిల్ మరోసారి బరితెగించింది. దీనికి ప్రతీకారం తీర్చుకోవాలని ఇరాన్ అధినేత అయతుల్లా అలీ ఖమేనీ ఆదేశాలిచ్చినట్లు వచ్చిన నిర్ధారణగాని వార్తలు నిజమే అయితే మధ్య ప్రాచ్యంలో పరిణామాలు మరింత విషమించే అవకాశం ఉంది. ఒకే రోజు, బుధవారం నాడు హమాస్, హిజబుల్లా సంస్థల ప్రముఖ నేతలను ఇజ్రాయిల్ దళాలు హత్య చేశాయి. ఇరాన్ నూతన అధ్యక్షుడు మసూద్ పెజెషికియాన్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన హనియేను రాజధాని టెహరాన్లో హత్యచేశారు. అంతకు కొద్దిగంటల ముందు లెబనాన్ రాజధాని బీరూట్ నగరంలో హిజబుల్లా సీనియర్ మిలిటరీ కమాండర్ ఫాద్ షుకుర్ను ఇజ్రాయిల్ హత్యచేసింది. ఈ రెండు సంస్థలూ ఇరాన్కు గట్టి మద్దతుదారులే అన్న సంగతి తెలిసిందే. ఇజ్రాయిల్ ఆక్రమణలోని గోలన్ గుట్టల ప్రాంతంపై అంతకుముందు జరిగిన దాడికి కారణమని ఇజ్రాయిల్ ఆరోపించగా తమకేమీ సంబంధం లేదని హిజబుల్లా ప్రకటించింది. గాజాలో హమాస్ నేతలు, కార్యకర్తల అణచివేత పేరుతో సాగిస్తున్న మారణహోమంలో భాగం, శాంతి చర్చలను దెబ్బతీసే కుట్ర కారణంగానే హనియే హత్య అన్నది స్పష్టం. గతేడాది అక్టోబరు ఏడు నుంచి గాజాలో మారణకాండతో పాటు దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఇరాన్, అది మద్దతిస్తున్న సంస్థలను రెచ్చగొట్టి పూర్తి స్థాయి మధ్యప్రాచ్య యుద్ధంలోకి లాగాలన్నది ఇజ్రాయిల్ దానికి మద్దతు ఇస్తున్న అమెరికా, ఇతర పశ్చిమ దేశాల ఎత్తుగడ అన్నది తెలిసిందే. దాని వలలో పడకుండా ఇరాన్ ఇన్ని నెలలుగా సంయమనం పాటిస్తున్నది. ప్రతీకారం తీర్చుకోవాలని బుధవారం నాటి జాతీయ భద్రతా మండలి సమావేశంలో ఖమేనీ ఆదేశాలిచ్చినట్లుగా అధికారులు అనధికారికంగా చెప్పినట్లుగా గురువారం నాడు న్యూయార్క్ టైమ్స్ పత్రిక వార్త ఇచ్చింది. మంటను ఎగదోసేందుకు ఇలాంటి వార్తలను ప్రచారం చేయటం తెలిసిందే. ఒకటి మాత్రం స్పష్టం, తమకు ఎదురు లేదని, ఎవరిని కావాలంటే వారిని, ఎక్కడబడితే అక్కడ మట్టుబెట్టే సత్తా తమకుందని ఇజ్రాయిల్ తాజా హత్యల ద్వారా ఆ ప్రాంత, ప్రపంచ దేశాలకు సందేశమిచ్చింది. గత నెల చివరి వారంలో పాలస్తీనా విముక్తికోసం పోరాడుతున్న పద్నాలుగు సంస్థలు, పార్టీలు చైనా మధ్యవర్తిత్వంలో ఉమ్మడిగా పోరాడేందుకు, జాతీయ ప్రభుత్వ ఏర్పాటుకు ఒక ఒప్పందానికి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాన్ని అమెరికా, ఇజ్రాయిల్ జీర్ణించుకోలేకపోతున్నాయి. ఆ ఒప్పందంలో హమాస్, పశ్చిమ గట్టు ప్రాంతంలో అధికారంలో ఉన్న ఫతా పార్టీలు కీలకు భాగస్వాములు. ఈ రెండూ కలవకూడదని కోరుకుంటున్న ఇజ్రాయిల్కు అది శరాఘాతం మాదిరి తగిలింది. ఆ ఉక్రోశంతో టెహరాన్లో హమాస్ నేత హత్యకు పాల్పడి ఉండవచ్చు. దానికి ప్రతిగా యుద్ధం గాకపోయినా ఇజ్రాయిల్ మీద పరిమితదాడులు జరిగే అవకాశం లేకపోలేదు. అది ఇరాన్ నేరుగా చేస్తుందా లేక మద్దతు ఇస్తున్న హిజబుల్లా, ఎమెన్లోని హౌతీ సాయుధ సంస్థలతో చేయిస్తుందా అన్నది చూడాల్సి ఉంది. హనియే హత్యను ఐరాస భద్రతా మండలి బుధవారం నాటి అత్యవసర సమావేశం ఖండించింది.దీని పర్యవసానాలు మధ్య ప్రాచ్యంలో పూర్తి స్థాయి యుద్ధానికి దారితీయకుండా చూడాలని కోరింది.హనియే హత్యను చైనా, రష్యా, అల్జీరియా నిర్ద్వందంగా నిరసించగా అమెరికా, బ్రిటన్,ఫ్రాన్స్ ఈ ప్రాంతంలో పరిస్థితులు దిగజారటానికి కారకులైన వారికి ఇరాన్ మద్దతు ఇవ్వటమే కారణమని ఎదురుదాడికి దిగాయి.తాము ఎంతో సంయమనంతో ఉన్నామని అయితే నిర్ణయాత్మకంగా హనియే హత్య మీద స్పందించేందుకు తమకు హక్కు ఉందని ఐరాసలో ఇరాన్ రాయబారి స్పష్టం చేశాడు. దీనికి ఇజ్రాయిల్తో పాటు అమెరికా కూడా బాధ్యత వహించాల్సిందే అన్నాడు.హత్యతో తమకేమీ సంబంధం లేదని, ఈ కారణంగా యుద్ధ అవసరం లేదని అమెరికా సన్నాయి నొక్కులు నొక్కింది. ఇరాన్ మీదే చర్యలు తీసుకోవాలంటూ దొంగే దొంగ అన్నట్లుగా ఇజ్రాయిల్ ఎదురుదాడికి దిగింది. అంతర్జాతీయ కోర్టులు తీర్పు చెప్పినా, యావత్ ప్రపంచం ఖండిస్తున్నా ఇజ్రాయిల్ ఖాతరు చేయటం లేదు. అడ్డగోలుగా భద్రతా మండలిలో అమెరికా ఇస్తున్న మద్దతు బయట అందిస్తున్న మిలిటరీ ఇతర సాయమే దాని దురాగతాలకు కారణం.ప్రపంచ శాంతి శక్తులు ఇప్పటి వరకు స్పందించింది ఒక ఎత్తు కాగా, మరింతగా రంగంలోకి దిగితేనే వాటికి అడ్డుకట్టపడుతుంది.

# ఇదే జోరును కొనసాగిస్తాం.. ఎలక్ట్రానిక్స్ ఎగుమతుల్లో 3వ స్థానానికి భారత్.. ప్రధాని మోదీ ఏమన్నారంటే..




ఢిల్లీ: ప్రధాని మోదీ మేక్ ఇన్ ఇండియా నినాదం.. దేశంలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టింది. మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తితో అనేక రంగాలు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో తయారీ రంగంలో శక్తివంతంగా మార్చేందుకు కేంద్రంలోని నరేంద్రమోదీ కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తోంది.. దీనికి తగినట్లుగా.. ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ కింద మేకిన్ ఇండియా నినాదాన్ని తీసుకువచ్చి.. దాని కోసం అన్ని రకాలుగా సహాయ సహకరాలను అందిస్తోంది.. ఈ చొరవకు తగినట్లు ఎలక్ట్రానిక్స్ స్వదేశీ ఉత్పత్తులు కూడా పెరిగాయి.. ఇంకా ఎగుమతి చేయడమే కాదు.. ప్రపంచంలో ఎలక్ట్రానిక్స్ వస్తువులు ఎగుమతి చేసే దేశాలలో భారత్ అగ్రస్థానంలో ఉండటం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.. ఇటీవల కాలంలో భారత్ లో ఎలక్ట్రానిక్ వస్తువుల ఉత్పత్తితో పాటు ఎగుమతి కూడా భారీగా పెరిగింది.. భారతదేశంలో ఐఫోన్ మ్యానుఫాక్చరింగ్ సైతం చేస్తుండటం.. ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీతో ప్రపంచ మార్కెట్లో భారీ డిమాండ్ నెలకొంది.. ప్రస్తుతం ఎలక్ట్రానిక్ వస్తువులు, యాపిల్ (ఐఫోన్), మొబైల్ ఫోన్స్ ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి. భారతదేశం నుండి యాపిల్ ఐఫోన్ ఎగుమతుల పెరుగుదల కారణంగా, ఎలక్ట్రానిక్స్ 2024-25 ఏప్రిల్-జూన్ త్రైమాసికం చివరి నాటికి ప్రపంచంలోని టాప్ 10 దేశాల ఎగుమతులలో భారతదేశం మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది.. కేవలం ఇంజనీరింగ్ వస్తువులు.. పెట్రోలియం ఉత్పత్తులు మాత్రమే అధిక ర్యాంక్లో ఉండగా.. 2023-24 అదే త్రైమాసికంలో ఎలక్ట్రానిక్స్ రంగం నాల్గవ స్థానాన్ని ఆక్రమించింది. వాణిజ్య విభాగం విడుదల చేసిన డేటా ప్రకారం, ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 22 శాతం పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం క్యూ1 ముగింపులో %వి%8.44 బిలియన్లకు చేరుకుంది. ఈ క్రమంలో అశ్విని వైష్ణవ్ కీలక ట్వీట్ చేశారు. భారత్ ఎలక్ట్రానిక్స్ ఎగుమతి ఇప్పుడు టాప్ 3లో ఉందని పేర్కొన్నారు. మేకింగ్ ఇన్ ఇండియా.. ప్రపంచవ్యాప్తంగా సరఫరా చేస్తుందంటూ పేర్కొన్నారు.

ప్రధాని మోదీ ట్వీట్..

దీనిపై ప్రధాని మోదీ కూడా స్పందించారు. అశ్విని వైష్ణవ్ ట్వీట్ కు రిట్వీట్ చేసిన ప్రధాని మోదీ.. ఇది నిజంగా ఎంతో సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్లో భారతదేశం నైపుణ్యం మా వినూత్నమైన యువశక్తి ద్వారా ఆధారితమైనది. సంస్కరణలు, ప్రోత్సాహంపై మా ప్రాధాన్యతకు ఇది నిదర్శనం మేక్ ఇన్ ఇండియా అని పేర్కొన్నారు. రానున్న కాలంలోనూ ఇదే జోరును కొనసాగించేందుకు భారత్ కట్టుబడి ఉందని తెలిపారు.

# కంత్రీ పనులు ఆపని డ్రాగన్ కంట్రీ.. ఈశాన్య భారతం మునిగేలా.. బ్రహ్మపుత్ర నదిపై సూపర్ డ్యామ్ నిర్మాణానికి వ్యూహాలు



ఢిల్లీ :సమయం దొరికినప్పుడల్లా భారత దేశంపై విషం చిమ్ముతూనే ఉంది డ్రాగన్ కంట్రీ. వ్యూహాత్మక ప్రాంతాల్లో కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. సరిహద్దుల వద్ద తమ ఆగడాలు సాగడం లేదని భావించిన చైనా ఇప్పుడు బ్రహ్మపుత్ర నదిపై ఫోకస్ పెట్టింది. ఈశాన్య భారత దేశాన్ని ముంచెత్తే వరదలను తీసుకురాగల భారీ జలవిద్యుత్ ప్రాజెక్ట్ను సిద్ధం చేస్తోంది. బ్రహ్మపుత్ర నదిపై చైనా నిర్మిస్తున్న సూపర్ డ్యామ్కు సంబంధించి ఆస్ట్రేలియన్ స్ట్రాటజిక్ పాలసీ ఇన్స్టిట్యూట్ (%ూూ్రా×%) తాజాగా హెచ్చరికలు జారీ చేసింది. అవును భారత్కు నష్టమని తెలిసినప్పటికీ.. బ్రహ్మపుత్ర నదిపై భారీ జలవిద్యుత్ కేంద్రం నిర్మాణానికి రెడీ అవుతోంది. గత కొన్నాళ్లుగా ఈ వ్యవహారంపై స్తబ్దుగా ఉన్న చైనా.. తాజాగా మరోసారి ఈ ప్రాజెక్ట్ నిర్మాణం దిశగా వ్యూహాలు రచిస్తోంది. దీనికి సంబంధించి ఆస్ట్రేలియన్ స్ట్రాటజిక్ పాలసీ ఇన్స్టిట్యూట్ ఓ నివేదిక విడుదల చేసింది. చైనా ఎత్తుగడలకు సంబంధించిన కీలక అంశాలను ఏఎస్పీఐ తన నివేదికలో పొందుపరిచింది. భారత్లోకి ప్రవేశించే ముందు అంటే అరుణాచల్ ప్రదేశ్ చేరుకోవడానికి ముందు బ్రహ్మపుత్ర నది .. అర్ధచంద్రాకారంలో వంగి ప్రవహిస్తోంది. ఈ వంపు ప్రాంతంలో సూపర్ డ్యాం నిర్మించేందుకు చైనా పావులు కదుపుతోందని ఏఎస్పీఐ నివేదికలో తెలిపింది. మరోవైపు ఈ నది ఈశాన్య రాష్ట్రమైన అరుణాచల్ప్రదేశ్లో ప్రవేశించడానికి ముందు సుమారు 3,000 మీటర్ల దిగువకు ప్రవహిస్తోంది. ఇక్కడ ప్రాజెక్టు నిర్మిస్తే భౌగోళికంగా చైనాకు అనుకూలంగా ఉంటుందని పేర్కొంటుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్‌ను ఉత్పత్తి చేసే వీలుండటంతో ఇక్కడే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని చైనా భావిస్తోంది. ప్రపంచలోనే అత్యంత శక్తివంతమైన జలవిద్యుత్ ప్రాజెక్టుగా దీనిని డ్రాగన్ అభివర్ణిస్తోంది. అందుకే ఈ ప్రాజెక్ట్ ను "సూపర్ డ్యామ్" అని అభివర్ణిస్తోంది. టిబెట్లో జన్మించే బ్రహ్మపుత్ర నది భారత్ గుండా బంగ్లాదేశ్లోకి ప్రవహిస్తోంది. మన దేశంలోని ఈశాన్య రాష్ట్రాలకు బ్రహ్మపుత్ర వరదాయిని కాగా.. వర్షాకాలంలో బ్రహ్మపుత్ర నదికి విపరీతంగా వరదలు వస్తుంటాయి. ఈ వరదలు ముఖ్యంగా బంగ్లాదేశ్లో అపారనష్టాన్ని కలగజేస్తాయి. ఒప్పందం ప్రకారం మే 15 నుంచి అక్టోబరు 15వ తేదీ వరకు బ్రహ్మపుత్ర జలసంబంధ విషయాల్ని ఎగువనున్న చైనా దిగువనున్న భారత్తో పంచుకోవాల్సి ఉంది.

2002 బ్రహ్మపుత్ర నది ఒప్పందం

బ్రహ్మపుత్ర నదికి సంబంధించి భారతదేశం.. చైనాల మధ్య చారిత్రక ఒప్పందం ఉంది. 2002లో సంతకం చేసిన ఈ ఒప్పందం ప్రకారం బ్రహ్మపుత్ర నదికి సంబంధించిన వివిధ రకాల సమాచారాన్ని భారత్తో పంచుకోవాలని చైనాను ఆదేశించింది. చాలా సంవత్సరాల తర్వాత ఒప్పందం 2008, 2013, 2018లో పునరుద్ధరించబడింది. ఈ ఒప్పందం ఐదు ఏళ్లు కాలానికి జరిగింది. దీంతో ప్రస్తుతం ఈ ఒప్పందం 2023లో ముగిసింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నందున అది పునరుద్ధరించబడలేదు.

భారతదేశానికి సంభావ్య బెదిరింపులు ఎందుకంటే

ఈ సూపర్ డ్యామ్ నిర్మాణం పూర్తి అయితే భారతదేశానికి గణనీయమైన ముప్పు ఏర్పడుతుంది. డ్యామ్ నుంచి చైనా పెద్ద ఎత్తున నీటిని విడుదల చేస్తే అరుణాచల్ ప్రదేశ్లో తీవ్ర వరదలు వచ్చే అవకాశం ఉంది. అప్పుడు భారతదేశానికి గణనీయమైన నష్టాన్ని కలిగుతుంది. చైనా విస్తృత వ్యూహంలో భాగంగానే అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దులో ఈ చర్య అని ఎపిఎస్పి నివేదిక సూచిస్తుంది చైనా నిర్మించనున్న ఈ ఆనకట్ట భారత సరిహద్దు నుండి కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉంది,. అప్పుడు అది ఏ సమయంలోనైనా "వాటర్ బాంబ్" వలె అధిక మొత్తంలో నీటిని విడుదల చేయగల సామర్థ్యాన్ని ఇస్తుంది. అలా నీటి మట్టం పెరిగితే అస్సాం, అరుణాచల్ ప్రదేశ్లలో తీవ్ర విధ్వంసం కలిగిస్తుంది. దిగువ ప్రాంతాలకు భయంకరమైన ముప్పు కలిగిస్తుంది.

# ఒక్క రోజే రూ.22లక్షల కోట్ల సంపద ఆవిరి

## భారీగా కుంగిన స్టాక్ మార్కెట్లుబడా కంపెనీలు బేర్ బేర్

## సెన్సెక్స్ 2222 పాయింట్లు .. నిఫ్టీ 662 పాయింట్లు లాస్

## అమెరికా మాంద్యం.. తూర్పు ఆసియాలో వార్ వార్నింగ్

## రూ.83.80లతో కనిష్టానికి రూపాయి



ముంబై : అమెరికా ఆర్థిక మాంద్యం తూర్పు ఆసియాలో యుద్ధ మేఘాలు .. భారతీయ స్టాక్ మార్కెట్లపై తీవ్రప్రభావం చూపించాయి. సోమవారం షేర్లు బేర్ మనటంతో.. బ్లాక్ మండే గొల్లుమంది. ప్రపంచ మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో మదుపర్ల సెంటిమెంట్ బావురుమంది. పర్యవసానంగా సోమవారం భారత స్టాక్ మార్కెట్లు తీవ్ర నష్టాల్లో కుంగిపోయాయి. దాదాపు రూ.22 లక్షల సంపద ఆవిరైంది. ఆరంభ ట్రేడింగ్లో నిఫ్టీ, సెన్సెక్స్ రెండు సూచీలు తీవ్ర నష్టాలను నమోదు చేశాయి. ఆరంభంలోనే బీఎస్ఈ సెన్సెక్స్ 1,500 పాయింట్లకు పైగా నష్టపోయింది. ఉదయం 10 గంటల సమయంలో సెన్సెక్స్ ఏకంగా 1,533.11 పాయింట్లు పతనమై 79,448.84 వద్ద, నిఫ్టీ 463.50 పాయింట్లు నష్టపోయి 24,254.20 వద్ద ట్రేడ్ కాగా%ా% మధ్యాహ్నం 1.30 గంటలకు బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 2543 పాయింట్లు నష్టపోయి 78,439 వద్ద కొనసాగుతోంది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 765 పాయింట్లు కోల్పోయి 23,952 వద్ద ట్రేడ్ అయింది..ఇక మార్కెట్ ముగిసే సమయానికి 2222 పాయింట్లు సెన్సెక్స్ నష్టపోగా, నిఫ్టి 662 పాయింట్లు లాస్ అయింది.. కాగా, అమెరికా ఆర్థిక వ్యవస్థ గణాంకాలు అంచనాలను అందుకోలేకపోయాయి. జులై నెలలో అమెరికాలో ఉద్యోగాల వృద్ధి ఊహించిన దాని కంటే చాలా అధికంగా మందగించింది. దీంతో ఆర్థిక మందగమనం తప్పదనే భయాలు మరింత పెరిగాయి. ఈ ప్రభావం ప్రపంచ ఈక్విటీ మార్కెట్లపై పడవచ్చనే విశ్లేషణలు గ్లోబల్ మార్కెట్లను కుంగదీశాయి. ఈ ప్రభావం దేశీయ మార్కెట్లపై పడింది. మరోవైపు ఇజ్రాయెల్- ఇరాన్, హమాస్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు కూడా మార్కెట్లను భయపెడుతున్నాయి

బడా కంపెనీల్నీ బేర్..

రికార్డు స్థాయిలో కొన్ని వారాల పాటు లాభాల బాటలో పయనించిన మార్కెట్లు ఇవాళ నష్టాల్లోకి జారుకున్నాయి. ఐటీ స్టాక్స్ తీవ్ర నష్టాల్లో కొనసాగుతున్నాయి. సెన్సెక్స్పై టాటా మోటార్స్, టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, అదానీ పోర్ట్స్, మారుతీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్స్. సెన్సెక్స్-30 సూచీలో సన్ ఫార్మా, హెచ్‌యూఎల్ షేర్లు మాత్రమే లాభాల్లో ఉండడం గమనార్హం. టైటన్, టాటా స్టీల్, ఎస్‌బీఐ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎల్ అండ్ టీ, ఎం అండ్ ఎం, రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్, టీసీఎస్, ఇన్ఫోసిస్ షేర్లు భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి.కాగా సన్ ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు పాజిటివ్‌గా ట్రేడ్ అవుతున్నాయి

అంతర్జాతీయ మార్కెట్లల్లోనూ..

మాంద్యం భయాలు అలుముకుంటున్న నేపథ్యంలో అమెరికా మార్కెట్లు గతవారం భారీ నష్టాలతో ముగిశాయి. నేడు ఆసియా మార్కెట్లు సైతం అదే బాటలో పయనిస్తున్నాయి. జపాన్ నికాయ్ సూచీ ఏకంగా 7 శాతానికిలో అమెరికా మార్కెట్లు గతవారం భారీ నష్టాలతో ముగిశాయి. నేడు ఆసియా మార్కెట్లు సైతం అదే పైగా నష్టపోవడం గమనార్హం. ఈ ప్రాంతంలోని ఇతర ప్రధాన సూచీల పరిస్థితి సైతం అలాగే ఉంది.

కనిష్టానికి రూపాయి

అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి ఫ్లాట్గా ట్రేడవుతోంది. అమెరికా డాలర్తో పోలిస్తే రూపాయి విలువ రూ.83.80 వద్ద ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఇక అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు 0.35 శాతం మేర పెరిగాయి. దీనితో ప్రస్తుతం బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 77.08 డాలర్లుగా ఉంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411,
Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com